Epaper : Pallevelugu Epaper Stand

పల్లె ప్రగతి.. ప్రజావెలుగే లక్ష్యం..

# పల్లెవెలుగు

తెలుగు దిన పత్రిక

ఆదివారం | 21 | ఫిబ్రవరి 2021

సంపుటి : 8 | సంచిక : 275 | పేజీలు : 8 | వెల : రూ.4/-

Printed and Published From : Kurnool, Vijayawada, Anantapur, Tirupathi, Nellore, Kadapa







## తీవ్రంగా నష్టపోయాం..హోదా ఇవ్వండి



- సమావేశంలో పాల్గొన్న ఏపీ సీఎం
- రుణాలపై ఏడాదికి 10 నుంచి 11 శాతం
- వ్యవసాయ అనుబంధ రంగాల్లో 5 రకాల చర్యలను చేపట్టాల్సి ఉంటుందన్నారు

**అమరావతి**: ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన 6వ నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశం జరిగింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన ఈ భేటీలో కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, పీయూష్ గోయల్, నరేంద్రసింగ్ తోమర్ సహా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, నీతి ఆయోగ్ సభ్యులు హాజరయ్యారు.సమావేశంలో పాల్గొన్న ఏపీ సీఎం జగన్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తేనే పారిశ్రామికాభివృద్ధిలో ముందుకు దూసుకెళ్తామని స్పష్టం చేశారు. విభజన కారణంగా రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందన్న సీఎం..విభజనకు ముందు ప్రత్యేక హోదా ఇస్తామని బేషరతుగా పార్లమెంట్‌లో ప్రకటించినట్టు గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పీఎఫ్‌సీ, ఆర్‌ఈసీ రుణాలపై ఏడాదికి 10 నుంచి 11 శాతం వడ్డీలను చెల్లించాల్సి వస్తోందన్నారు. తయారీ రంగంలో ముందుంటున్న దేశాల్లో వడ్డీ రేట్లు 2 నుంచి 3శాతానికి మించి ఉండటం లేదన్నారు. రుణాలపై అధిక వడ్డీలు, విద్యుత్ ఖర్చులు భారంగా ఉన్నాయన్నారు. మంచి పనితీరు చూపిస్తున్న పరిశ్రమలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తోందన్నారు. కేంద్రం నిర్దేశించిన సంస్కరణల విషయంలో ముందుకెళ్తున్నామని సీఎం జగన్ వివరించారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో 5 రకాల చర్యలను చేపట్టాల్సి ఉంటుందన్నారు. పంటల ఉత్పత్తి ఖర్చును తగ్గించడంతో పాటు నాణ్యమైన విత్తనాలు, సర్టిఫై చేసిన ఎరువులు, పురుగుమందులను అందుబాటులోకి తీసుకురావాల్సి ఉందన్నారు. పంటల స్టోరేజీ, గ్రేడింగ్, ప్రాసెసింగ్ లో కొత్త టెక్నాలజీని తీసుకు రావాల్సి ఉందన్నారు. రైతులు తమ పంటలను సరైన ధరలకు అమ్ముకునేలా చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు.


## కేంద్రం, రాష్ట్రాల సమన్వయంతోనే ఆర్థికవృద్ధి

- నీతి ఆయోగ్ పాలకమండలి భేటీలో మోదీ
- బడ్జెట్‌పై సానుకూల స్పందన
- పేదలకు ఉచితంగా విద్యుత్, గ్యాస్
- దీదీ, కెప్టెన్ గైర్హాజరు..



**దిల్లీ**: కేంద్రం, రాష్ట్రాలు కలిసి పయనిస్తేనే సమాఖ్య స్ఫూర్తికి అర్థమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ప్రధాని మోదీ అధ్యక్షతన నీతి ఆయోగ్ పాలకమండలి శనివారం భేటీ అయ్యింది. వర్చువల్ విధానంలో జరిగిన ఈ సమావేశంలో మోదీ మాట్లాడుతూ రాష్ట్రాలకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రాల మధ్యే కాకుండా జిల్లాల మధ్య కూడా సమాఖ్య స్ఫూర్తి ఉండాలని సూచించారు. భారత్‌ను ఆత్మనిర్భర్‌గా తీర్చిదిద్దేందుకు ప్రైవేటు రంగానికి మరిన్ని అవకాశాలు కల్పించాలని మోదీ అన్నారు. ప్రైవేటు రంగ అభివృద్ధికి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.“కరోనా సమయంలో రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వం కలిసి పనిచేశాయి. దీంతో వైరస్‌ను ఎదుర్కోవడంలో దేశం విజయం సాధించింది. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో లక్ష్యం దిశగా పయనించడమే దేశ అభివృద్ధికి పునాది. అదే సమాఖ్య స్ఫూర్తికి అర్థం. అప్పుడే ఆర్థిక వృద్ధి కూడా సాధించగలం. ఇదొక్కటే కాదు.. రాష్ట్రాలతో పాటు జిల్లాల మధ్య కూడా పోటీ, సహకారం ఉండాల్సిన అవసరం ఉంది ” అని మోదీ వివరించారు. కొవిడ్ వ్యాక్సినేషన్ విషయంలో దేశం విజయం సాధించిందని, ప్రపంచం ముందు భారత్ తన ఖ్యాతిని మరింత పెంచ ుకుందని పేర్కొన్నారు. 2లో


## దక్షిణాదిన కొత్త కరోనా ‘ఎన్440కె’



సీసీఎంబీ అధ్యయనంలో గుర్తింపు

**హైదరాబాద్:** దక్షిణాది రాష్ట్రాల్లో ప్రస్తుతం ఎన్440కె అనే కొత్త రకం కొవిడ్-19 వైరస్ వ్యాప్తిలో ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. అది ప్రమాదకరమో కాదో స్పష్టత లేకున్నా, వ్యాప్తికి అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు చెప్తున్నారు. దేశంలో తొలి కరోనా కేసు నమోదై ఏడాది దాటింది. ఈ క్రమంలో వైరస్ జన్యుక్రమ విశ్లేషణ ద్వారా వ్యాప్తిలో ఉన్న రకాలపై సీసీఎంబీ శాస్త్రవేత్తలు అధ్యయనం చేశారు. సీసీఎంబీ సహా వేర్వేరు సంస్థలు చేపట్టిన కొవిడ్ వైరస్ 6400 జన్యుక్రమ విశ్లేషణలో 5వేల ఉత్పరివర్తనాలు గుర్తించారు. ప్రధానంగా కొన్ని రకాలే ఎక్కువ వ్యాప్తిలో ఉన్నట్లు తేల్చారు. ఏ3ఐ జూన్ 2020 వరకు వ్యాప్తిలో ఉండగా.. తర్వాత ఏ2ఏ విస్తరించింది. ఇందులోని డీ614జీ ఉత్పరివర్తనంతో ఎక్కువ విస్తరణకు కారణమైంది. ప్రపంచవ్యాప్తంగానూ ఇదే ఎక్కువగా కన్పించింది. 2లో

## అందుకే ఇంధన ధరల్లో పెరుగుదల



**దిల్లీ:** దేశంలో ఇంధన ధరలు వరుసగా పెరుగుతుండటంతో కాంగ్రెస్ సీనియర్ నేత, రాజస్థాన్ సీఎం అశోక్ గహ్లోత్ కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం తీసుకుంటున్న తప్పుడు ఆర్థిక నిర్ణయాల కారణంగా ఇంధన ధరలు పెరుగుతున్నాయని ఆయన విమర్శించారు. ఈ మేరకు శనివారం ట్విటర్ వేదికగా ఆయన కేంద్రంపై తీవ్ర విమర్శలు చేశారు.‘2014 యూపీఏ హయాంలో ఎక్సైజ్ సుంకం లీటర్ పెట్రోల్‌పై రూ.9.20, డీజిల్‌పై రూ.3.46 మాత్రమే ఉంది. కానీ, మోదీ ప్రభుత్వంలో ఎక్సైజ్ సుంకం లీటరు పెట్రోల్‌పై రూ.32.90, డీజిల్‌పై రూ.31.80 భారీగా విధిస్తోంది. కేంద్రం ఈ మేర సుంకాలు విధించడం కారణంగా సామాన్యుడు బలవుతున్నాడు. కాబట్టి ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఎక్సైజ్ సుంకాలను వెంటనే తగ్గించాలి. గత 11 రోజుల నుంచి వరుసగా పెరుగుతున్న ధరలతో ప్రజలు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేంద్రం తీసుకుంటున్న తప్పుడు ఆర్థిక నిర్ణయాలే ఇందుకు కారణం. దీంతోనే పెట్రోల్, డీజిల్ ధరలు రికార్డు స్థాయిలో పెరిగాయి. కేంద్రం రాష్ట్రాలపై అదనపు ఎక్సైజ్ డ్యూటీ, ప్రత్యేక ఎక్సైజ్ డ్యూటీల భారం మోపుతోంది. ఫలితంగానే రాష్ట్రాలు ప్రజలపై వ్యాట్ విధించాల్సి వస్తోంది’ అని గహ్లోత్ విమర్శించారు.‘కొవిడ్ కారణంగా రాజస్థాన్ ప్రభుత్వానికి ఆదాయం తగ్గిపోయి.. ఆర్థిక వ్యవస్థ దారుణంగా దెబ్బతింది. అయినప్పటికీ సా మాన్యుడికి ఉప శమనం కల్పించాలనే యో చ న తో రాష్ట్ర ప్రభు త్వం గత నెల లో రెండు శాతం వా ్యట్‌ను కుది ంచింది. ఆ వి ధంగా ప్రజలకు ఉప శమనం కల్పి ం చాల్సింది పోయి.. మోదీ ప్రభుత్వం ఏకధాటిగా ఇంధన ధరలను పెంచ ుకుంటూ పోతోంది’ అని అశోక్ విమ ర్శించారు. కాగా రాజస్థాన్ ప్రభుత్వం పెట్రోల్‌పై అధికంగా పన్నులు విధిస్తోందని వస్తున్న పుకార్లపై స్పందిస్తూ.. పెట్రోల్‌పై పన్నులు రాజస్థాన్‌లో కన్నా భాజపా పాలిత మధ్యప్రదేశ్‌లోనే అధికంగా విధిస్తున్నారని విమర్శలు చేశారు.కాగా శనివారం వరుసగా 12వ రోజు ఇంధన ధరలు పెరిగాయి. పెట్రోల్‌పై 39పైసలు, డీజిల్‌పై 37 పైసలు పెరిగింది. దీంతో దిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ.90.58, డీజిల్ రూ.80.97గా నమోదైంది.

### ఉన్నతాధికారుల

## ప్రమేయంతో మారిన ‘సీన్’?

- జంటహత్యల కేసుపై డీజీపీ స్వీయ పర్యవేక్షణ
- కీలక వ్యక్తుల పేర్లు బయటకు వస్తాయా?



**హైదరాబాద్**: పెద్దపల్లి జిల్లాలో లాయర్ దంపతుల హత్యల విషయంలో నిందితుల బరితెగింపునకు కారణాలపై అనుమానాలు కొనసాగుతూనే ఉన్నాయి. మంథని నియోజకవర్గంలో కొందరు పోలీస్ అధికారులు రాజకీయ నేతలతో మితిమీరిన స్నేహం కొనసాగిస్తుండడమే నిందితుల ధీమాకు కారణమనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు పోలీసుల సహకారంతో తప్పించుకోగలుగుతామనే ధైర్యంతోనే వారు అంతకు తెగించారనే భావన కలుగుతోంది. నేరస్థలిలో ఆధారాల్ని జాగ్రత్తగా కాపాడటంలో పోలీసులు నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించడం ఈ ప్రచారానికి బలం చేకూర్చినట్లయింది.జంటహత్యల కేసుపై డీజీపీ స్వీయ పర్యవేక్షణఅయితే జంట హత్యల అనంతరం పరిణామాలు వేగంగా మారిపోవడంతో నిందితుల ఎత్తులు చిత్తయ్యాయి. ఈ కేసు రాజకీయ రంగు పులుముకోవడం.. న్యాయవాదుల ఆందోళనలు, సత్వర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని హైకోర్టు ఆదేశించడానికితోడు డీజీపీ మహేందర్‌రెడ్డి స్వయంగా కేసు దర్యాప్తును సమీక్షిస్తున్నారు. ప్రజల్లో అనుమానాలకు తావివ్వకుండా నిష్పాక్షిక దర్యాప్తు జరిగేలా చూడాలని ఆయన ఆదేశించారు. డీజీపీ స్వీయ పర్యవేక్షణతో పరిస్థితి మారిపోయింది. స్థానిక పోలీసులు దిద్దుబాటు చర్యలు చేపట్టి ‘జాగ్రత్త’గా మసులుకోవడం మొదలుపెట్టారనే ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే అనూహ్యంగా పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు మేనల్లుడు బిట్టు శ్రీను పేరు తెరపైకి వచ్చిందనే చర్చ జరుగుతోంది. ఐజీ నాగిరెడ్డి విలేకరుల సమావేశంలో అతడి పేరు వెల్లడించే వరకు బిట్టు శ్రీను గురించి ఏమాత్రం బహిర్గతం కాకపోవడం గమనార్హం. కత్తులను ఓ ప్రజాప్రతినిధి పండ్ల దుకాణం నుంచి తెచ్చారనే అనుమానాల నేపథ్యంలో అతడిని విచారిస్తే మరింత సమాచారం వెలుగుచూసే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ముందుముందు ఈ కేసులో ఇంకా ఎవరైనా కీలక వ్యక్తుల పేర్లు బయటకు వస్తాయా? అనేది ఉత్కంఠగా మారింది. 2లో

## రాష్ట్రపతి ముందుకుషబ్నమ్ క్షమాభిక్ష పిటిషన్

ప్రియుడితో కలిసి తన కుటుంబ సభ్యులను దారుణంగా హతమార్చిన ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన మహిళ షబ్నమ్‌ను ఉరితీసేందుకు రంగం సిద్ధమైంది. ఈ నేపథ్యంలో షబ్నమ్ కుమారుడు తన తల్లి చేసిన నేరాలను క్షమించాలని కోరుతూ.. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఎదుట క్షమాభిక్ష పిటిషన్ దాఖలు చేశాడు. రామ్‌పుర్ జైలులో తన తల్లిని కలిసిన క్షణాలను గుర్తు చేసుకున్న మహ్మద్ తాజ్.. భావోద్వేగానికి లోనయ్యాడు. షబ్నమ్ కేసుకు సంబంధించి ఇప్పటికే గవర్నర్ ఆనందిబెన్ పటేల్ క్షమాభిక్షను తిరస్కరించారు. అయితే శుక్రవారం మరోసారి గవర్నర్ ముందుకు ఈ పిటిషన్ వచ్చింది. ఈ సారి కూడా క్షమాభిక్ష తిరస్కరణకు గురైతే.. ఆమెను ఉరి తీయడానికి మథుర జైలు అధికారులు సిద్ధంగా ఉన్నారు. నిర్భయ కేసులో నిందితులను ఉరి వేసిన పవన్ జల్లాదే షబ్నమ్‌నూ ఉరి తీసే అవకాశం ఉంది.ఎవరీ మహ్మద్ తాజ్..?షబ్నమ్ 2008లో ప్రియుడితో కలిసి కుటుంబ సభ్యులను ఏడుగురిని అత్యంత పాశవికంగా గొడ్డలితో నరికి చంపింది. దీంతో ఇరువురిపై కేసులు నమోదయ్యాయి. అప్పటికే మహ్మద్ తాజ్ కడుపులో ఉన్నాడు. తరువాత.. షబ్నమ్ జైలులోనే తాజ్‌కు జన్మనిచ్చింది. జైలు నిబంధనల ప్రకారం పిల్లవాడికి ఆరేళ్ల వయసు వచ్చిన తరువాత కారాగారం పరిసరాల్లో ఉండకూడదు. దీంతో షబ్నమ్... తన మిత్రుడైన ఉస్మాన్ సైఫీని తాజ్‌కు సంరక్షకునిగా బాధ్యతలు అప్పగించింది. అప్పటి నుంచి తాజ్‌కు సంబంధించిన అన్నీ వ్యవహారాలను సైఫీ చూసుకునేవారు.



## విశాఖలో విజయసాయిరెడ్డి పాదయాత్ర



**విశాఖ**: విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాల ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం జీవీఎంసీ గాంధీ విగ్రహం నుంచి వైజాగ్ స్టీల్ ప్లాంట్ గేటు వరకు పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో కలిసి వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ.. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయడంతో పాటు పార్లమెంట్‌లోనూ పోరాడతామన్నారు.‘విశాఖ ఉక్కుని ప్రభుత్వరంగ సంస్థగానే కొనసాగించాలి. ప్రైవేటీకరణ చేయకూడదనే వైకాపా విధివిధానాలను అనుసరించి అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలన్నింటినీ కలుపుకొని ఉద్యమాన్ని ప్రారంభించాం.. పోరాటాన్ని అలాగే కొనసాగిస్తాం. ఎటువంటి పరిస్థితుల్లో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వైకాపా ఒప్పుకోదు. విశాఖ ఉక్కును సాధించినప్పుడు పోరాటంరాష్ట్రంతో పాటు దిల్లీలో కూడా జరిగింది. అలాగే పోరాటం చేస్తే అనుకున్నది సాధిస్తాం’ అని విజయసాయిరెడ్డి అన్నారు.మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ‘విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఒప్పుకోమని ఇటీవల విశాఖ వచ్చిన ముఖ్యమంత్రి కార్మిక సంఘాలను కలిసినప్పుడు స్పష్టం చేశారు. కేంద్రం నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకూ మేము కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తాం. పార్లమెంటు లోపల, బయటా ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తాం. రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు పరిశ్రమ పరిరక్షణకు అవసరమైన సూచనలు, సలహాలను కేంద్ర ప్రభుత్వానికి అందించింది’ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్, స్థానిక ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

పల్లె ప్రగతి.. ప్రజావెలుగే లక్ష్యం..
పల్లెవెలుగు
తెలుగు దిన పత్రిక



# సీసీఎంబీ అధ్యయనంలో గుర్తింపు

హైదరాబాద్: దక్షిణాది రాష్ట్రాల్లో ప్రస్తుతం ఎన్440కె అనే కొత్త రకం కొవిడ్–19 వైరస్ వ్యాప్తిలో ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. అది ప్రమాదకరమో కాదో స్పష్టత లేకున్నా, వ్యాప్తికి అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు చెప్తున్నారు. దేశంలో తొలి కరోనా కేసు నమోదై ఏడాది దాటింది. ఈ క్రమంలో వైరస్ జన్యుక్రమ విశ్లేషణ ద్వారా వ్యాప్తిలో ఉన్న రకాలపై సీసీఎంబీ శాస్త్రవేత్తలు **అధ్యయనం** చేశారు. సీసీఎంబీ సహా వేర్వేరు సంస్థలు చేపట్టిన కొవిడ్ వైరస్ 6400 జన్యుక్రమ విశ్లేషణలో 5వేల ఉత్పరివర్తనాలు గుర్తించారు. ప్రధానంగా కొన్ని రకాలే ఎక్కువ వ్యాప్తిలో ఉన్నట్లు తేల్చారు. ఏ3ఐ జూన్ 2020 వరకు వ్యాప్తిలో ఉండగా.. తర్వాత ఏ2ఏ విస్తరించింది. ఇందులోని డీ614జీ ఉత్పరివర్తనంతో ఎక్కువ విస్తరణకు కారణమైంది. ప్రపంచవ్యాప్తంగానూ ఇదే ఎక్కువగా కన్పించింది. ఇటీవల చాలా దేశాల్లో కొత్తరకం కొవిడ్–19 వైరస్ వ్యాప్తి ఆందోళన కలిగిస్తోంది. కరోనా వైరస్ స్పైక్ ప్రొటీన్‌లో ఉత్పరివర్తనాలతో కొత్త రకం వ్యాప్తిలోకి వచ్చింది. మానవ శరీర కణాలకు అతుక్కుపోయే గుణంతో అధిక ఇన్‌ఫెక్షన్‌కు కారణమవుతున్నట్లు తేలింది.భారత్‌లో ఉనికి తక్కువే..యూకే, బ్రెజిల్, దక్షిణాఫ్రికా వంటి దేశాల్లో వేగంగా విస్తరిస్తూ ఆందోళన కలిగిస్తున్న కొత్త వైరస్ మన దేశంలోనూ వ్యాప్తిలో ఉందని సీసీఎంబీ శాస్త్రవేత్తలు తెలిపారు. రోగనిరోధక వ్యవస్థను తప్పించుకుని వ్యాప్తికి కారణమవుతున్న ఈ484కె, అధిక వ్యాప్తికి కారణమవుతున్న ఎన్501వై ఉత్పరివర్తనాలు వీటిలో ఉన్నాయి. భారత్‌లో వీటి ఉనికి ప్రస్తుతం తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. పాజిటివ్‌ల నుంచి సేకరించిన వైరస్ నమూనాలను తక్కువగా జీనోమ్ సీక్వెన్సింగ్ చేస్తుండటం ఇందుకు కారణం కావొచ్చని సీసీఎంబీ డైరెక్టర్ డాక్టర్ రాకేశ్‌మిశ్రా అన్నారు. సాధ్యమైనంత ఎక్కువగా జన్యుక్రమాలను కనుక్కొంటే కొత్త రకం వైరస్ పుట్టుక, వ్యాప్తి గురించి కచ్చిత సమాచారం తెలుస్తుందన్నారు. తద్వారా రోగనిరోధక వ్యవస్థ నుంచి తప్పించుకుంటున్న, రోగ లక్షణాలను బట్టి, ఎక్కువ విస్తరణకు కారణమవుతున్న కొత్త రకాలను సకాలంలో గుర్తించి నివారించడానికి వీలవుతుందన్నారు. వైరస్ ఉత్పరివర్తనాలను పర్యవేక్షించే దిశగా దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరాన్ని తాజా అధ్యయనం సూచిస్తోందని పరిశోధకులు దివ్యతేజ్ అన్నారు. వ్యాప్తిని అడ్డుకోవడం ద్వారా ఉత్పరివర్తనాలతో హానికరమైన కొత్తరకం వైరస్ పుట్టకుండా అడ్డుకోవచ్చని ముఖ్య పరిశోధకులు డాక్టర్ సురభి శ్రీవాస్తవ పేర్కొన్నారు.

# న్యాయవాదుల హత్య: ఆడియో క్లిప్పింగ్ వైరల్

**రక్షణ కల్పించాలని లాయర్ నాగమణి వేడుకోలుతమకు ప్రాణభయం ఉందంటూ డీసీపీ రవీందర్‌కు గతంలోనే ఫోన్**

**హైదరాబాద్**: రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపిన హైకోర్టు న్యాయవాద దంపతుల హత్య కేసు మరో మలుపు తిరిగింది. గుంజపడుగు రామాలయం విషయంలో తమకు రక్షణ కల్పించాలని న్యాయవాది నాగమణి డీసీపీ రవీందర్‌ను కోరిన ఆడియో కలకలం రేపుతోంది. శుక్రవారం రాత్రి ఈ ఆడియో క్లిప్పింగ్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. గుంజపడుగు గ్రామంలోని ఆలయం విషయంలో కుంట శ్రీనివాస్ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, తమకు రక్షణ కల్పించాలని నాగమణి డీసీపీని కోరారు. ఈ విషయంలో స్థానిక పోలీసులు తమ ఫిర్యాదును పట్టించుకోవడం లేదని, ఎస్సై తమ ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని, మీరైనా స్పందించాలని విజ్ఞప్తి చేశారు. అయితే, డీసీపీ రవీందర్ ఆమెకు రక్షణ విషయం కల్పించే విషయాన్ని పదే పదే దాటవేస్తూ.. ప్రతీది పోలీసుల పరిధిలోకి రాదని, ఆలయానికి సంబంధించిన అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. ప్రతీదానికి పోలీసులను మధ్యలోకి లాగొద్దని ఆమెకు సూచించడం గమనార్హం. అయితే రక్షణ కల్పించాలంటూ న్యాయవాద దంపతులు తమను ఎప్పుడూ సంప్రదించలేదని గురువారం పోలీసులు వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ప్రస్తుత ఆడియో క్లిప్పింగ్ సంచలనం సృష్టిస్తోంది.

# మల్టీ క్యాప్..ఫ్లెక్సీ క్యాప్..పెట్టుబడికి ఏది మేలు?

**ఫండ్ పెట్టుబడులు దాదాపు 72 శాతం లార్జ్ క్యాప్**

**స్టాక్ మార్కెట్లో** ఏదో ఒక రకం షేర్లలో పెట్టుబడికే పరిమితం కాకుండా రెండు, మూడు తరగతులకు చెందిన షేర్లపై మదుపు చేస్తే నష్టభయం తగ్గుతుంది. అధిక లాభాలూ ఆర్జించే అవకాశం ఉంటుందని మదుపరుల విశ్వాసం. అందుకే లార్జ్ క్యాప్‌తోపాటు , మిడ్, స్మాల్ క్యాప్ షేర్లలో సందర్భాన్ని బట్టి ఆయా కంపెనీల పనితీరును విశ్లేషించి, మదుపు చేస్తుంటారు. ఇదే పనిని కొందరు మ్యూచువల్ ఫండ్ల ద్వారా చేస్తుంటారు. ఇందుకు మల్టీ క్యాప్ ఫండ్లను ఎంచుకుంటారు. కానీ, నిబంధనల్లో మార్పులు రావడంతో ఈ వ్యూహాన్ని సమీక్షించుకోవాల్సిన అవసరం వచ్చింది. అవేమిటి? ప్రస్తుతం ఏం చేయాలి అనే అంశాలను ఇప్పుడు తెలుసుకుందాం..మల్టీ క్యాప్ ఫండ్లను నిర్వహించే ఫండ్ మేనేజర్లు తమ అజమాయిషీలో ఉన్న నిధిని ప్రధానంగా లార్జ్, మిడ్ క్యాప్ షేర్లలో పెట్టుబడులకు పరిమితం చేసేవారు. స్మాల్ క్యాప్ షేర్లను విస్మరించేవారు. కానీ, ఈ పద్ధతి మారాలని, మల్టీ క్యాప్ ఫండ్లు కనీసం 25 శాతం పెట్టుబడులను స్మాల్ క్యాప్ షేర్లకు కేటాయించాలని నిర్దేశిస్తూ, సెబీ కొత్త నిబంధనలు తీసుకువచ్చింది. మల్టీ–క్యాప్ పండ్ల పెట్టుబడులకు సంబంధించి 25– 25– 25 నిబంధన తీసుకురావటం, ఫ్లెక్సీ క్యాప్ ఫండ్లు అనే ఒక కొత్త తరగతిని సృష్టించింది. అదే సమయంలో ఈ నిబంధనలు పాటించటం ఇష్టం లేని ఫండ్లు, ఫ్లెక్సీ క్యాప్ ఫండ్లుగా మారేందుకు అవకాశం కల్పించింది. దీంతో చాలా మల్టీ క్యాప్ ఫండ్లు, ఇప్పుడు ఫ్లెక్సీ క్యాప్ ఫండ్లుగా పేరు మార్చుకుంటున్నాయిఇంకేం మార్పులు వచ్చాయంటే....లి ఇంతకాలం మల్టీ క్యాప్ ఫండ్లు, ప్రధానంగా లార్జ్ క్యాప్ పెట్టుబడులకు పరిమితం అయ్యాయి. అందువల్ల వాటికి ఇప్పుడు ఒక్కసారిగా 25– 25– 25 నిబంధన పాటించటం కష్టసాధ్యంగా మారింది. ముఖ్యంగా స్మాల్ క్యాప్ తరగతి షేర్లకు కనీసం 25 శాతం పెట్టుబడులను కేటాయించటం కుదరని పరిస్థితి. అందుకే అవి ఫ్లెక్సీ క్యాప్ ఫండ్లుగా మారిపోవటానికి సిద్ధపడ్డాయి. ఫలితంగా సెబీ కొత్త నిబంధనల ప్రకారం తమ పెట్టుబడుల పోర్ట్‌ఫోలియో




మార్చాల్సిన అవసరం లేకుండా పోతోందిలి కొన్ని ఫండ్ పథకాలు మల్టీ క్యాప్ ఫండ్లుగా కొనసాగటానికి సిద్ధమయ్యాయి. ఇలాంటి వాటిల్లో ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ మల్టీక్యాప్ ఫండ్ ముఖ్యమైనది. ఈ ఫండ్ పెట్టుబడులు దాదాపు 72 శాతం లార్జ్ క్యాప్ షేర్లలో ఉన్నాయి. మిడ్ క్యాప్‌లో 16 శాతం, స్మాల్ క్యాప్‌లో 9 శాతం పెట్టుబడులు పెట్టింది. కొత్త నిబంధనల ప్రకారం లార్జ్ క్యాప్ పెట్టుబడులు తగ్గించి, మిడ్, స్మాల్ క్యాప్ షేర్లకు కనీసం 25 శాతం చొప్పున పెట్టుబడులు మళ్లించటానికి ఈ ఫండ్ సిద్ధపడింది. అదే విధంగా నిప్పాన్ ఇండియా మల్టీ క్యాప్ ఫండ్ యథాతథంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో మ్యూచువల్ ఫండ్ సంస్థలు కొత్త నిబంధనల ప్రకారం మళ్లీ కొత్తగా మల్టీ క్యాప్ పథకాలను ఆవిష్కరించే అవకాశం ఉంది. ఇటీవల కాలంలో స్మాల్ అండ్ మిడ్ క్యాప్ షేర్లకు స్టాక్ మార్కెట్లో ఆకర్షణ ఏర్పడింది. అందువల్ల మొదటి నుంచీ 25– 25– 25 పెట్టుబడుల సూత్రం ప్రకారం మొదటి నుంచీ పెట్టుబడులు పెట్టే వెసులుబాటుతో మ్యూచువల్ ఫండ్ సంస్థలు కొత్త మల్టీ క్యాప్ పథకాల ఎన్‌ఎఫ్‌ఓ (న్యూ ఫండ్ ఆఫర్లు) చేపట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. మదుపు కొనసాగించాలా?ఫ్లెక్సీ క్యాప్ ఫండ్లుగా మారిన పథకాల్లోనే తమ పెట్టుబడులు కొనసాగించాలా? వేరే వాటిని ఎంచుకోవాలా...? అనే సందేహం మదుపరుల్లో తలెత్తుతోంది.లి పెట్టుబడి పెట్టిన మల్టీ క్యాప్ పథకం, ఇప్పుడు ఫ్లెక్సీ క్యాప్ ఫండ్‌గా మారినప్పటికీ మదుపరులు కంగారు పడవలసిన పనిలేదు. సంబంధిత పథకం పోర్ట్‌ఫోలియో మెరుగ్గా ఉండి, మంచి లాభాలు ఆర్జిస్తుంటే..దాన్లోనే కొనసాగవచ్చు. లి ఫ్లెక్సీ క్యాప్ ఫండ్లకు సంబంధించి ఫండ్ మేనేజర్ సత్తా ఎంతో ముఖ్యం. వీటిని ఒక రకంగా యాక్టివ్‌లీ మేనేజ్డ్ పథకాలుగా చెప్పొచ్చు. కంపెనీల ఎంపిక విషయంలో ఫండ్ మేనేజర్‌కు ఎంతో స్వేచ్ఛ ఉంటుంది. ఒక్కోసారి సరిగా ఎంచుకోవచ్చు, మరోసారి తప్పటడుగు వేయొచ్చు. దాని ప్రభావం ఆ పథకం పనితీరుపై పడుతుంది. అందువల్ల ఫండ్ మేనేజర్ సత్తాను బట్టి ఈ ఫండ్లలో ఫ్లెక్సీ క్యాప్ ఫండ్లలో కొనసాగాలా... వద్దా అనే అంశాన్ని నిర్ణయించుకోవాలి. లి మదుపరులకు ఇప్పటికే లార్జ్ క్యాప్, మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ విభాగాలకు చెందిన ఫండ్ పథకాల్లో పెట్టుబడులు ఉంటే, అప్పుడు ప్రత్యేకంగా మరొక మల్టీ క్యాప్‌ను వెతుక్కోవలసిన పనిలేదు.లి మిడ్, స్మాల్ క్యాప్ ఈక్విటీ షేర్లలో పెట్టుబడి అధిక నష్టభయంతో కూడుకున్న అంశం అనేది తెలిసిన విషయమే. అదే సమయంలో దీర్ఘకాలంలో ఎంతో ఆకర్షణీయమైన ప్రతిఫలాన్ని ఆర్జించే అవకాశం ఉంటుంది. అందువల్ల తమ పెట్టుబడి లక్ష్యాల (ఇన్వెస్ట్‌మెంట్ గోల్స్) ప్రకారం ఫ్లెక్సీ క్యాప్‌గా మారిన మల్టీ క్యాప్ ఫండ్స్‌లో తమ మదుపు కొనసాగించాలా... లేక ఉపసంహరించి మరొక పథకంలోకి మారాలా అనే విషయాన్ని పరిశీలించాలి.ఏమిటి వ్యత్యాసం?లి లార్జ్, మిడ్, స్మాల్ క్యాప్ తరగతికి చెందిన ఈక్విటీ షేర్లలో పెట్టుబడి పెట్టే వాటిని మల్టీ క్యాప్ ఫండ్లుగా పరిగణిస్తారు. గతంలో ఫండ్ మేనేజర్ తన ఇష్టానుసారం ఈ మూడు విభాగాలకు చెందిన కంపెనీలను ఎంచుకొని పెట్టుబడి పెట్టే వీలుంది. కానీ, ఈ మూడింటికీ కనీసం 25 శాతం చొప్పున పెట్టుబడి కేటాయించాలని సెబీ గత ఏడాదిలో నిర్దేశించింది. దీన్ని 25– 25– 25 రూల్ అనీ అంటున్నారు.లి గతంలో మల్టీ క్యాప్ ఫండ్లకు వర్తించిన నిబంధనలే ఇప్పుడు ఫ్లెక్సీ– క్యాప్ ఫండ్లకు నిర్దేశించారు.

# అశ్విన్, కుల్‌దీప్, పాండ్య ‘వాతి’ స్టెప్పులు..



## వీడియో పంచుకున్న టీమ్‌ఇండియా స్పిన్నర్

**: ఇంగ్లాండ్ :**పై రెండో టెస్టు గెలిచాక టీమ్‌ఇండియా ఆటగాళ్లు ఎంతో ఉత్సాహంగా ఉన్నారు. చెన్నై వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో ఓటమి చవిచూసిన కోహ్లీసేన తర్వాతి టెస్టులో 317 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. దీంతో నాలుగు టెస్టుల సిరీస్ ప్రస్తుతం 1–1తో సమానంగా నిలిచింది. అయితే, మూడో టెస్టు ఈనెల 24న అహ్మదాబాద్‌లోని మొతేరా స్టేడియంలో జరగనుండటంతో ఇప్పటికే ఇరు జట్లూ అక్కడికి చేరుకొని ప్రాక్టీస్ మొదలెట్టాయి. ఈ క్రమంలో వారికి వారం రోజుల విశ్రాంతి దొరకడంతో టీమ్‌ఇండియా ఆటగాళ్లు సంతోషంగా గడుపుతున్నారు.అందుకు సంబంధించిన ఓ వీడియోను తాజాగా రవిచంద్రన్ అశ్విన్ ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నాడు. ప్రముఖ తమిళ హీరో విజయ్ నటించిన మాస్టర్ సినిమాలోని వాతి పాటకు స్టెప్పులేశాడు. అందులో అశ్విన్‌తో పాటు హార్దిక్ పాండ్య, కుల్‌దీప్ యాదవ్‌లు కూడా కాలు కదిపారు. మొతేరా స్టేడియంలోని జిమ్‌లో వీరంతా ఉత్సాహంగా చిందులేశారు. ఇది చూసి వాతి సంతోషపడతాడంటూ అశ్విన్ వ్యాఖ్యానించడం గమనార్హం. కాగా, ఈ చెన్నై స్పిన్నర్ రెండో టెస్టులో చిరస్మరణీయ ప్రదర్శన చేసిన సంగతి తెలిసిందే. తొలి ఇన్నింగ్స్‌లో ఐదు, రెండో ఇన్నింగ్స్‌లో మూడు వికెట్లు తీసిన అతడు బ్యాటింగ్‌లోనూ శతకంతో మెరిశాడు. దీంతో భారత్ సిరీస్‌లో నిలవడంలో కీలక పాత్ర పోషించాడు.మరోవైపు తొలి టెస్టులో అవకాశం రాని కుల్‌దీప్ రెండో టెస్టులో తక్కువ ఓవర్లే బౌలింగ్ చేసే అవకాశం దక్కింది. అక్షర్ పటేల్, అశ్విన్ రాణించడంతో కుల్‌దీప్ రెండో ఇన్నింగ్స్‌లో రెండు వికెట్లు మాత్రమే తీశాడు. ఇక టీమ్‌ఇండియా కీలక ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య టెస్టు జట్టుకు ఎంపికైనా తుది జట్టులో ఇంకా అవకాశం రాలేదు. మరి బుధవారం నుంచి ప్రారంభమయ్యే డే/నైట్ టెస్టులోనైనా అతడికి అవకాశం వస్తుందో లేదో వేచిచూడాలి.

## కేంద్రం, రాష్ట్రాల సమన్వయంతోనే ఆర్థికవృద్ధి

ఈ ఏడాది బడ్జెట్‌పై దేశమంతా సానుకూల స్పందన రావడం దేశ ప్రజల మనోభావాలను అద్దం పడుతోందని అన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందాలనుకుంటోందని, ఇలాంటి సమయంలో ప్రజలు సమయాన్ని వృథా చేయాలనుకోవడం లేదని మోదీ అన్నారు. ముఖ్యంగా యువత అన్ని రంగాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రోత్సాహక పథకాలు ప్రతి ఒక్కరికీ అనేక అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు.గడిచిన కొన్నేళ్లలో కొన్ని కోట్ల మందికి బ్యాంకు ఖాతాలు కల్పించామని మోదీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. పేదలకు ఉచితంగా విద్యుత్, గ్యాస్ కనెక్షన్లు ఇచ్చామన్నారు. ఆరోగ్య సదుపాయాలను మెరుగుపర్చడంతో పేదల జీవితాల్లో మార్పు వచ్చిందని తెలిపారు.

**దీదీ, కెప్టెన్ గైర్హాజరు..**

నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశంలో కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, పీయూష్ గోయల్, నరేంద్రసింగ్ తోమర్ సహా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, నీతి ఆయోగ్ సభ్యులు హాజరయ్యారు. కొత్తగా ఏర్పాటైన లద్దాఖ్, జమ్మూకశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతాల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. అయితే పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, పంజాబ్ సీఎం కెప్టెన్ అమరీందర్ సింగ్ మాత్రం భేటీకి దూరంగా ఉండటం గమనార్హం.

## ఆరోగ్య ధీమా.. ఇలా...

ఆర్థిక ప్రణాళికలో ఆరోగ్య బీమాకు ఎంతో ప్రాధాన్యం ఉంది. ముఖ్యంగా కొవిడ్–19 తదనంతర పరిణామాల నేపథ్యంలో ప్రతి ఒక్కరికీ ఇప్పుడు ఈ పాలసీలు ఒక తప్పనిసరి అవసరంగా మారింది. ఈ నేపథ్యంలో ఏ వయసు వారికి ఎలాంటి ఆరోగ్య బీమా పాలసీ నప్పుతుంది.. పాలసీ తీసుకునేటప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలేమిటి? తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.20 ఏళ్ల వయసులో..చిన్న వయసులో ఉన్నాం.. మాకేం అవుతుందన్న ధోరణిలో చాలామంది 20 ఏళ్ల యువత ఆరోగ్య బీమా పాలసీలు తీసుకునేందుకు ముందుకురారు. కానీ, ఇప్పుడున్న జీవన శైలి వల్ల అనారోగ్యం బారిన పడుతున్న వారిలో 20–30 ఏళ్లలోపు వారూ అధికంగానే ఉంటున్నారన్నది వాస్తవం. అందుకే, ఈ వయసులోనే ఆరోగ్య బీమా పాలసీ తీసుకోవడం మేలు. దీనివల్ల ఇతర ప్రయోజనాలూ ఉంటాయి. ముందస్తు వ్యాధులు ఉండే అవకాశం తక్కువే కాబట్టి, భవిష్యత్తులో వేచి ఉండే సమయంలాంటివి ఉండదు. ఆరోగ్య పరీక్షలూ పెద్దగా అవసరం పడదు. అనారోగ్యం బారిన పడకున్నా.. ప్రమాదాలు ఎప్పుడు ఎదురవుతుందో చెప్పలేం. ఇలాంటి సందర్భాల్లోనూ ఆరోగ్య బీమా అవసరం ఎంతైనా ఉంటుంది. కొత్త తరం అంతా డిజిటల్‌నే ఇష్టపడుతున్నారు కాబట్టి, ఆరోగ్య బీమా పాలసీలనూ వీరు సులభంగా ఆన్‌లైన్‌లోనే తీసుకోవచ్చు. ఈ వయసు వారు ఇండెమ్నిటీ ప్లాన్‌ను తీసుకోవచ్చు. ఓపీడీ చికిత్సలకూ వర్తించేలా పాలసీ ఉండాలి. వయసు పెరుగుతున్న కొద్దీ.. పాలసీ విలువా అధికమయ్యే పాలసీని ఎంచుకోవాలి. 30 –40 ఏళ్ల మధ్యలో..ఈ వయసులో బాధ్యతల బరువు అధికంగా ఉంటుంది. వ్యక్తిగతంగానూ, వృత్తిపరంగానూ ఒత్తిడి పెరుగుతుంది. మానసిక ఒత్తిడి పెరగడం, వ్యాయామం లోపించడం, కాలుష్యం, అనారోగ్య ఆహార అలవాట్లు ఇలా పలు కారణాల వల్ల అనారోగ్యం తరచూ పలకరిస్తూ ఉంటుంది. ఈ వయసులోఉన్నవారు.. తమతోపాటు, తన కుటుంబానికీ తగినంత ఆరోగ్య బీమా రక్షణ కల్పించాల్సిన అవసరం ఉంది. కుటుంబం అంతటికీ కలిపి కనీసం రూ.7లక్షల నుంచి రూ.10లక్షల వరకూ ఫ్యామిలీ ఫ్లోటర్ పాలసీని ఎంచుకోవాలి. పెరుగుతున్న వైద్య ఖర్చులను దృష్టిలో పెట్టుకొని, టాపప్ పాలసీనీ తీసుకోవాలి. ప్రసూతి ఖర్చులను చెల్లిస్తారా? నవజాత శిశువుకు రక్షణ లభిస్తుందా? చూసుకోండి. వ్యక్తిగత ప్రమాద బీమా, డిజేబిలిటీ ప్లాన్‌లాంటివీ తీసుకోవాలి. అనుకోని సంఘటన జరిగినప్పుడు కుటుంబానికి తగిన ఆర్థిక రక్షణ లభించేలా బీమా పాలసీ తీసుకోవడమూ ముఖ్యమేనని గుర్తుంచుకోండి. 40 దాటాక..నడి వయసు అంటే.. 40–50 ఏళ్ల మధ్య వయసున్న వారిలో కొందరికి ఆరోగ్య సమస్యలు ప్రారంభం అవుతుంటాయి. దీర్ఘకాలిక వ్యాధులు చుట్టుముట్టే అవకాశం ఉంది. ఈ సమయంలో ఏదైనా అనారోగ్యం వస్తే.. అది పదవీ విరమణ అనంతర జీవితానికి దాచుకున్న మొత్తంపై ప్రభావం చూపిస్తుంది. పెరుగుతున్న ఆదాయానికి అనుగుణంగా బీమా రక్షణ ఉండేలా ఏర్పాటు చేసుకోవాలి. అప్పుడే మీతోపాటు, కుటుంబ ఆర్థిక లక్ష్యాలకూ భరోసా లభిస్తుంది. ఈ వయసులో ఉన్నవారు ఆరోగ్య బీమా పాలసీని ఎంచుకునేటప్పుడు పాలసీ మొత్తం ఖర్చయినా.. తిరిగి భర్తీ చేసే ఆప్టిమల్ సమ్ ఇన్సూర్డ్ పాలసీలను పరిశీలించాలి. వేచి ఉండే వ్యవధి తక్కువగా ఉండాలి. క్లెయిం చేసుకున్నప్పుడు అదనపు ప్రీమియం (లోడింగ్) వసూలు చేయకూడదు. దీర్ఘకాలిక వ్యాధులకూ పరిహారం చెల్లించాలి. ఈ వయసులో ఉన్నవారు క్రిటికల్ ఇల్‌నెస్ పాలసీలను ఎంచుకోవడం మర్చిపోవద్దు.60.. ఆపైన...ఈ వయసులో ఉన్న వారికి ఆదాయం తగ్గిపోతుంది. అదే సమయంలో ఆరోగ్య సమస్యలూ అధికం అవుతాయి. కొన్నేళ్ల క్రితమే ఆరోగ్య బీమా పాలసీ తీసుకుంటే.. ఇలాంటప్పుడు వేచి ఉండే సమయం, మినహాయింపుల్లాంటివి పెద్దగా ఉండవు. సీనియర్ సిటిజెన్ల కోసం పూర్తిస్థాయి ఆరోగ్య బీమా పాలసీలు పెద్దగా అందుబాటులో లేవు. కానీ, కొన్ని బీమా సంస్థలు పెద్దల కోసం ప్రత్యేకంగా కొన్ని పాలసీలను ఆకర్షణీయంగా అందిస్తున్నాయి. ఉన్న పాలసీలను ఒకటికి రెండుసార్లు పరిశీలించాకే మీకు సరిపోయే పాలసీని ఎంచుకోవాలి. సహ చెల్లింపు.. ఉప పరిమితులు.. ఆరోగ్య పరీక్షల అవసరం ఇంటి వద్దే ఉండి చేయించుకునే చికిత్సలకుపరిహారంలాంటివాటిని పరిశీలించాలి. – అనురాధా శ్రీరాం, చీఫ్ యాక్చువరీ ఆఫీసర్, ఆదిత్య బిర్లా హెల్త్ ఇన్సూరెన్స్

## కడప కలెక్టర్‌కు ఫిర్యాదుల వెల్లువ



**కడప**: జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా అక్రమాలు చోటు చేసుకున్నాయని భారీ సంఖ్యలో అభ్యర్థులు ఇవాళ కడప కలెక్టరేట్‌కు తరలి వచ్చారు. పులివెందుల, రాయచోటి, కడప, కమలాపురం నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖ్యలో కలెక్టరేట్‌కు వచ్చిన తెదేపా, భాజపా, స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ల సందర్భంగా జరిగిన అక్రమాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. నామినేషన్లు వేయకుండా తమను వైకాపా నేతలు, కొందరు అధికారులు బెదిరించారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఎవరైనా అభ్యర్థులు బలవంతంగా ఏకగ్రీవాలు చేసుకున్నా.. నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నా.. వాటిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయొచ్చని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేశ్ కుమార్ ఇటీవల ప్రకటించారు. ఈ నేపథ్యంలో అభ్యర్థులు కలెక్టరేట్‌కు తరలివచ్చారు. తమకు అన్యాయం జరిగిందని, నామినేషన్లు వేయడానికి మరోసారి అవకాశం కల్పించాలని కలెక్టర్‌ను కోరారు.

## చివరి దశ ఎన్నికలపై మీడియా సమావేశం

### జిల్లా కలెక్టర్, ఎస్పీ



**పల్లెవెలుగు, కడప బ్యూరో:** పులివెందుల జమ్మలమడుగు నియోజకవర్గాల్లోని 13 మండలాల్లో ఎన్నికలు. 224గ్రామ పంచాయతీలకు గాను 108 గ్రామ పంచాయితీలు(48.02%) ఏకగ్రీవం. చక్రాయపేట, తొండూరు మండలాల్లోని అన్ని పంచాయతీలు ఏకగ్రీవంకగా, 11మండలాల్లో 116 గ్రామ పంచాయితీల్లో ఎన్నికలు. 116 గ్రామ పంచాయితీల్లో 1లక్ష 74వేల495మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 362 ఫిర్యాదులు అందగా 314 ఫిర్యాదు లను 48గంటల్లో పరిష్కరించామన్నారు. ఒక కోటి ముప్పై లక్షల నగదు,లక్ష తొంబై ఆరు వేలు విలువ చేసే మద్యం స్వాధీనం ,జిల్లాలో 81హైపర్ సెన్సిటివ్,56సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించాం. అలాగే 3లక్షల 44వేల 350 బ్యాలెట్ పేపర్లు సిద్దంగా ఉన్నాయి. 3వేల 456మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొంటారని తెలిపారు. 343మంది అభ్యర్థులు సర్పంచ్ స్థానానికి 2,052మంది అభ్యర్థులు వార్డు మెంబర్ స్థానానికి పోటీ పడుతున్నారు. గత మూడ దశల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగలేదు. చివరి దశ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసాం. ప్రతి పోలింగ్ కేంద్రం లోను వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశాం.

## 23న విష్ణు సహస్రనామ పారాయణం

**పల్లెవెలుగు, ఆళ్లగడ్డ:** పట్టణంలోని శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో ఈనెల 23న మంగళవారం విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ కార్యక్రమం జరుగుతుందని ధర్మ జాగరణ సమితి నాయకులు పేర్కొన్నారు. భీష్మ ఏకాదశి సందర్భంగా విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం కార్యక్రమం సాయంత్రం 6 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలని వారు కోరారు.

# పురపోరు మొదలైంది !

- ఆగినచోటు నుంచే ప్రక్రియ
- గతేడాదే నామినేషన్ల దాఖలు
- ఉపసంహరణకు మార్చి 3 తుదిగడువు




**పల్లెవెలుగు, నందికొట్కూరు :** పల్లెపోరు ముగియక ముందే నగరపాలిక, పురపాలిక ఎన్నికలకు నగారా మోగింది. దీనిక సంబంధించిన షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ నెల 15 న మంగళవారం విడుదల చేసింది. మార్చి 10న ఎన్నికలు నిర్వహించి, 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. గతంలో నిలిచిపోయిన ఎన్నికల ప్రక్రియను అక్కడి నుంచే కొనసాగించేలా ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి 3వ తేదీ మధ్యాహ్నం 3 గంటలలోపు నామినేషన్ల ఉపసంహరణకు గడువుగా నిర్ణయించారు. గతేడాది మార్చి 9న పురపాలిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. అదే నెల 11 నుంచి 13వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించారు. 14న వాటిని పరిశీలించి, అర్హులైన అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. 23వ తేదీన పోలింగ్ నిర్వహించాలని నిర్ణయించారు. నామపత్రాల ఉపసంహరణ ప్రక్రియ పూర్తికాలేదు. అయితే కరోనా కారణంగా అదే నెల 15న




ఎన్నికలను వాయిదా వేశారు.

**185 నామినేషన్లు:** నందికొట్కూరు మున్సిపాలిటీలో ఎన్నికలు జరగనున్నాయి. వీటిల్లో 29 వార్డులు ఉన్నాయి. గతంలోనే వైసిపి 81, టిడిపి 34, బిజెపి 16, సిపిఐ 04, ఇండిపెండెంట్ లు 44 ,ఇతరులు 06 ఇందులో (05 యంఐయం ,01 అన్న వైఎస్ఆర్) నామినేషన్లు దాఖలయ్యాయి. అప్పట్లోనే నామినేషన్లు పరిశీలించిన అధికారులు వివిధ కారణాలతో 05 నామపత్రాలను తిరస్కరించారు. 185 మందిని అర్హులుగా గుర్తించి జాబితా ప్రకటించారు. తాజాగా ఉపసంహరణ ముగిసే సరికి తుది బరిలో ఎంతమంది నిలుస్తారనేది వేచి చూడాలి.

**రిజర్వేషన్లు ఇలా:** నందికొట్కూరు మున్సిపాలిటీలో గతంలోనే రిజర్వేషన్లు ఖరారు చేశారు. నందికొట్కూరు మున్సిపాలిటీలో 29 వార్డులకు సంబంధించి 30652 మంది ఓటరులు ఉన్నారు. ఇందులో 15500 మహిళ ఓటరు లు,15147 మంది పురుషులు ఉన్నారు. 5 గురు ఇతరులు ఉన్నారు. మహిళలకు 14 స్థానాలు కేటాయించారు. ఎస్సీలకు 5 (మహిళలు-2, జనరల్-3), ఎస్టీలకు 1 (జనరల్), బీసీలకు 8 (మహిళలు-04, జనరల్-04), జనరల్ మహిళలకు ప్రత్యేకంగా 8, అన్‌రిజర్వుడ్‌కు 7 స్థానాలు కేటాయించారు.

## నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలి

### కడప జిల్లా ఎస్పీ కే.కే.ఎన్ అన్బురాజన్





**పల్లెవెలుగు బ్యూరో,కడప :** నాలుగో దశ ఎన్నికలలో భాగంగా జమ్మలమడుగు నియోజకవర్గంలోని మండలాల్లో విధుల్లో పాల్గొననున్న పోలీసు అధికారులు , సిబ్బందికి దిశానిర్దేశం చేసిన ..జిల్లా ఎస్పీ శ్రీ కే.కే.ఎన్ అన్బురాజన్ నాలుగో దశ పంచాయతీ ఎన్నికల విధుల్లో పాల్గొనబోతున్న పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ శ్రీ కే.కే.ఎన్ అన్బు రాజన్ ఐ.పి.ఎస్ పేర్కొన్నారు. శనివారం జమ్మలమడుగులో జిల్లా ఎస్పీ శ్రీ కే.కే.ఎన్ అన్బురాజన్ ఐ.పి.ఎస్ నాలుగో దశలో జరిగే పంచాయతీ ఎన్నికల విధుల్లో పాల్గొనబోతున్న పోలీసు అధికారులు , సిబ్బందికి ఎన్నికల విధి నిర్వహణకు సంబంధించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ కే.కే.ఎన్ అన్బు రాజన్ ఐ.పి.ఎస్ మాట్లాడుతూ..ఎన్నికల నాలుగో దశలో బాగంగా 21 వ తేదీ ఉదయం ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుంచి పూర్తి అయ్యే వరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ సమయస్ఫూర్తితో ఎన్నికల విధులు నిర్వర్తించాలని సూచించారు. క్యూ లైన్లను క్రమ పద్ధతిలో పాటించే విధంగా మరియు ఓటర్ల సమూహం బట్టి మహిళల కొరకు ప్రత్యేకంగా వరుస క్రమంలో పంపించాలని సూచించారు. మంచినీళ్ల బాటిళ్లు, ఇంకు సీసాలు,బాల్ పెన్నులు , మొబైల్ ఫోన్లు మొదలైన వాటిని అనుమతించకూడదని తెలిపారు. 100 మీటర్ల లోపు జన సమూహం లేకుండా చూసుకోవాలని, బ్యానర్స్ , ఎటువంటి ప్రచారాలకు అనుమతి లేకుండా చూడాలని సూచించారు. అదేవిధంగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చే ఓటర్లు,ముఖ్యంగా మహిళలు,వృద్ధుల పట్ల మర్యాదపూర్వకంగా, స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా జరిగేటట్లు సిబ్బంది అందరూ అప్రమత్తంగా వ్యవహరించి జిల్లా పోలీసు శాఖకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు ఎన్నికల విధులకు సంబంధించిన బందోబస్తు అంశాలపై దిశానిర్దేశం చేశారు.

## రాయలసీమ మహిళా సదస్సు జయప్రదం చేయండి

### రాజారత్నం ఎమ్మార్పీఎస్ నాయకుడు



**పల్లెవెలుగు, ఆత్మకూరు:** రాయలసీమ మహిళా సదస్సులూ కొలిమిగుండ్ల మండలం బెలూం గుహలలో మార్చి 8న అరుంధతి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయవలసిందిగా ఎమ్మార్పీఎస్ నాయకుడు రాజారత్నం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి శ్రీమతి కమలమ్మ ఎస్సీ ఎస్టీ నేషనల్ మాజీ కమిషనర్ సభ్యులు, యామిని బాల సింగనమల మాజీ శాసన సభ్యురాలు, కల్పనా కుమారి సబ్ కలెక్టర్ నంద్యాల, దండు వీరయ్య మాదిగ ఏపీ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పాల్గొంటారని తెలిపారు. ఈ సదస్సులో మహిళలపై జరుగుతున్న దాడులపై చర్చిస్తారని తెలిపారు.

## అనాథ శవానికి అంత్యక్రియలు



**పల్లెవెలుగు వేంపల్లె :** వేంపల్లి పట్టణంలోనీ రాజీవ్ నగర్ కాలానీ నందు అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు. శనివారం స్థానిక రాజీవనగర్ కాలనీ వైఎస్సార్‌సీపీ ఇంచార్జీ మోహన్ రావు (పవార్) అనాథ శవం దహన సంస్కరణల కోసం రూ. 4 వేలు ఆర్థిక సహాయాన్ని అందించి, మానవత్వాన్ని చాటుకున్నారు. అనంతరం వేంపల్లె పంచాయతీ సిబ్బంది ద్వారా అంత్యక్రియలు నిర్వహించారు.


## అర్చనా విద్యాసంస్థల విద్యార్థి ఐపిఎల్‌కు ఎంపిక



**పల్లెవెలుగు, రాయచోటి:** అర్చనవిద్యాసంస్థలలో2011-2013 ఇంటర్ పూర్తి చేసుకుని తిరిగి అదే అర్చన డిగ్రీ కాలేజీలో 2013-2016లో డిగ్రీ కూడా పూర్తి చేసుకున్న హరిశంకర్ రెడ్డి ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో చెన్నై సూపర్ కింగ్స్ టీంలో సెలెక్ట్ కావడం అదేవిధంగా ధోనీ నాయకత్వంలో సచిన్ టెండూల్కర్ కుమారుడుతో పాటు ఆడడం పట్ల అర్చన విద్యాసంస్థల కరస్పాండెంట్ డా,,పి.మదన్ మోహన్ రెడ్డి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో కూడా అర్చనవిద్యా సంస్థలు తరపు నుండి జరిగే వివిధ క్రికెట్ పోటీలలో చురుగ్గా పాల్గొనే వాడిని మంచి ప్రతిభ కనబరిచే వారిని మదన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఐపిఎల్ క్రికెట్ పోటీలలో చిన్నమండెం మండలం బోనమల గ్రామం నాగూరి వాండ్లపల్లె వాసి హరిశంకర్ చెన్నై ఫ్రాంచైజీ తీసుకోవడం చాలా హర్షదాయ కమన్నారు. హరిశంకర్ రెడ్డి క్రికెట్ పోటీలలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాలలోని యువ క్రీడాకారులకు హరిశంకర్ రెడ్డి ఆదర్శంగా నిలవాలని అర్చన విద్యాసంస్థలు కరస్పాండెంట్ మదన్ మోహన్ రెడ్డి ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో అర్చన విద్యాసంస్థల ప్రిన్సిపాల్ మరియు ఇతర ఉపాధ్యాయ ఉపాధ్యాయులు కూడా అభినందనలు తెలిపారు.

## గంగుల కుటుంబం సహకారంతో గ్రామాన్ని నందనవనంగా తీర్చిదిద్దుతాం

**పల్లెవెలుగు, రుద్రవరం:** గంగుల కుటుంబం సహకారంతో రుద్రవరం గ్రామాన్ని అభి వృద్ధి పథంలో ముందుకు నడిపించి నందనవనంగా తీర్చిదిద్దుతామని బుధవారం మేజర్ పంచాయతీ సర్పంచ్ విజయలక్ష్మి భర్త బైరి బ్రహ్మం బావ బైరి శ్రీహరి అన్నారు. మండలంలోని యర్రగుడిదిన్నె గ్రామంలో వైసిపి సీనియర్ నాయకుడు గంగుల మనోహర్ రెడ్డి ని బైరి బ్రహ్మం బైరి శ్రీహరి తోపాటు వైసిపి నాయకులు శనివారం పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి వైసిపి సీనియర్ నాయకుడు గంగుల మనోహర్ రెడ్డి కుటుంబం సహకారంతో గ్రామ పంచాయతీ ఎన్నికలలో పోటీ చేసి గ్రామ వైసీపీ నాయకుల కృషితో ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదం తీర్పుతో భారీ మెజార్టీతో గెలుపొందడం జరిగింది అన్నారు. ప్రజలు తమపై వుంచిన నమ్మకంతో గంగుల కుటుంబం సహాయ సహకారాలతో గ్రామాన్ని అభివృద్ధి వైపు నడిపించి నందనవనంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. తమ కుటుంబం గెలుపుకు సహాయ సహకారాలు అందించిన గంగుల కుటుంబానికి కృతజ్ఞతలు తెలుపుతూ రుణపడి ఉంటామన్నారు. ఎన్నికల ఈ ప్రక్రియ ప్రారంభం నాటి నుండి విజయం ప్రకటించి ఎంతవరకు నిద్రా



హారాలు మాని తమ వెన్నంటి ఉండి తమ గెలుపుకు సహకరించి ఎంతో కృషి చేసిన గ్రామ నాయకులు కార్యకర్తలకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెంబర్ వన్ ఉసేని, లొడుగు మబ్బు నరసింహుడు, సైమన్, లాజరస్‌తో పాటు పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## గతంలో అభ్యర్థుల నామినేషన్ దాఖలుపై కల్లెక్టర్‌కు ఫర్యాదు

**పల్లెవెలుగు, చెన్నూరు:** పల్లెపోరు ముగియక ముందే నగరపాలిక, పురపాలిక ఎన్నికలకు నగారా మోగింది. దీనిక సంబంధించిన షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ నెల 15 న మంగళవారం విడుదల చేసింది. మార్చి 10న ఎన్నికలు నిర్వహించి, 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. గతంలో నిలిచిపోయిన ఎన్నికల ప్రక్రియను అక్కడి నుంచే కొనసాగించేలా ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి 3వ తేదీ మధ్యాహ్నం 3 గంటలలోపు నామినేషన్ల ఉపసంహరణకు గడువుగా నిర్ణయించారు. గతేడాది మార్చి 9న పురపాలిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. అదే నెల 11 నుంచి 13వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించారు. 14న వాటిని పరిశీలించి, అర్హులైన అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. 23వ తేదీన పోలింగ్ నిర్వహించాలని నిర్ణయించారు. నామపత్రాల ఉపసంహరణ ప్రక్రియ పూర్తికాలేదు. అయితే కరోనా కారణంగా అదే నెల 15న ఎన్నికలను వాయిదా వేశారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ కార్యాలయంకు పెద్ద ఎత్తున తరలివచ్చిన జడ్పీటిసి, ఎంపిటిసి అభ్యర్థులు గతంలో




నామినేషన్ దాఖలు చేసే సమయంలో అభ్యంతరాల పై ఫిర్యాదు చేయవచ్చున్న ఎస్ ఈ సి నిర్ణయంతో వచ్చిన అభ్యర్థులు..జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు వివిధ పార్టీల , స్వతంత్ర అభ్యర్థులు తరలి వచ్చారు.

## సర్పంచి అభ్యర్థి మరిదిపై హత్యాయత్నం



**సఖినేటిపల్లి:** తూర్పు గోదావరి జిల్లా సఖినేటిపల్లి మండలం అంతర్వేదిపాలెంలో దారుణం చోటు చేసుకుంది. సర్పంచి అభ్యర్థిగా బరిలో నిలిచిన గంటా చంద్రకళ మరిది ప్రదీప్‌కుమార్‌పై ప్రత్యర్థులు కత్తులతో దాడికి తెగబడ్డారు. బాధితుడిని అమలాపురం కిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రదీప్‌కుమార్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసిన సఖినేటిపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## వామన్‌రావు హత్య కేసు నిందితులకు రిమాండ్



**మంథని:** హైకోర్టు న్యాయవాది వామన్‌రావు దంపతుల హత్య కేసులో ముగ్గురు నిందితులకు న్యాయస్థానం రిమాండ్ విధించింది. వీరిని మంథనిలోని జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట పోలీసులు శుక్రవారం రాత్రి హాజరు పరచగా న్యాయమూర్తి నాగేశ్వరరావు 14 రోజుల రిమాండ్ విధించారు. అంతకు ముందు వీరికి గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రిలో కరోనా పరీక్షలు నిర్వహించారు.

## హైదరాబాద్‌లో బీటెక్ విద్యార్థికి దేహశుద్ధి



**హైదరాబాద్:** ప్రేమించాలంటూ యువతికి తుపాకీ చూపి బెదిరింపులకు పాల్పడిన ఓ యువకుడిని సికింద్రాబాద్‌లో స్థానికులు చితకబాదారు. దమ్మాయిగూడలోని సాయిబాబానగర్‌కు చెందిన బీటెక్ విద్యార్థి అభిషేక్.. కళాశాలలో చదువుతున్న ఓ యువతిని ప్రేమించాలంటూ వేధింపులకు పాల్పడుతున్నాడు. ఈరోజు ఆ యువతి తన సోదరుడితో కలిసి వెళుతుండగా సాకేత్ టవర్స్ వద్ద వారిని అడ్డగించి ఎయిర్‌గన్‌తో బెదిరించాడు. అక్కడ ఉన్న స్థానికులు వెంటనే స్పందించి అభిషేక్‌ను చితకబాదారు. అనంతరం అతడిని పోలీసులకు అప్పగించారు. ప్రైవేటు కళాశాలలో బీటెక్ చదువుతున్న అభిషేక్.. కొన్ని రోజులుగా యువతికి వాట్సాప్‌లో సందేశాలు పంపుతూ వేధిస్తున్నాడు. ప్రేమించాలంటూ యువతిని ఇబ్బందులకు గురిచేస్తున్నాడు.

## శ్రీనగర్‌లో ఉగ్రవాదుల ఘాతుకం

**శ్రీనగర్:** జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్‌లో ఉగ్రవాదులు ఘాతుకానికి పాల్పడ్డారు. బఘాట్ ప్రాంతంలో పోలీసులపై ఓ ముష్కరుడు బహిరంగంగా అందరూ చూస్తుండగానే కాల్పులకు తెగబడ్డాడు. ఈ ఘటనలో ఇద్దరు పోలీసులు ప్రాణాలు కోల్పోయారు. దుస్తుల్లో తుపాకీని దాచుకొని వచ్చిన ఉగ్రవాది అతి సమీపం నుంచి వారిపై కాల్పులు జరిపాడు. అనంతరం అక్కడి నుంచి పారిపోయినట్టు సీసీటీవీ ఫుటేజీలో రికార్డయింది. ఈ కాల్పుల్లో సొహైల్ అనే కానిస్టేబుల్ ఘటనా స్థలంలో మృతిచెందగా.. మహ్మద్ యూసుఫ్ అనే మరో కానిస్టేబుల్ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ ప్రాణాలు కోల్పోయారు. కట్టుదిట్టమైన భద్రత ఉండే విమానాశ్రయం రోడ్డులో ఉగ్రవాది కాల్పులకు తెగబడటం కలకలం రేపింది. దీంతో ఆ ప్రాంతాన్ని ఆధీనంలోకి తీసుకున్న భద్రతా బలగాలు.. దుండగుడి కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయని పోలీసులు వెల్లడించారు. గత మూడు రోజుల వ్యవధిలో ఇది రెండోఘటన. అత్యంత భద్రత ఉండే దుర్గనాగ్ ప్రాంతంలో ఓ రెస్టారెంట్ యజమాని కుమారుడిపై బుధవారం కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో అతడికి గాయాలయ్యాయి. కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూకశ్మీర్‌లో క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించేందుకు 24మంది దౌత్యప్రతినిధుల బృందం పర్యటించిన సమయంలోనే ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం.



# ఓటీపీ అడిగారు.. రూ.77లక్షలు కొల్లగొట్టారు!

**కటక్:** సైబర్ నేరగాళ్లు విసురుతున్న మాయా జాలానికి అమాయకులు బలైపోతున్నారు. ఒడిశాలోని కటక్‌లో ఇద్దరు వైద్యుల బ్యాంకు ఖాతాల నుంచి సైబర్ నేరగాళ్లు రూ.1.30 కోట్లు దోచుకోవడం కలకలం రేపింది. ఈ ఘటనలపై సైబర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు నమోదు కావడంతో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ మోసాలపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కటక్ సీడీఏ ప్రాంతంలో ఉంటున్న విశ్రాంత వైద్యుడు సనాతన మహంతి, మరో ఆయుర్వేద వైద్యుడు కూడా మోసపోయారు. మహంతికి ఈ నెల 9వ తేదీన ఫోన్‌కాల్ వచ్చింది. మీ సెల్‌ఫోన్‌లో ఉన్న బీఎస్ఎన్ఎల్ సిమ్ కేవైసీ చేయలేదని, బ్లాక్ చేస్తామని ఫోన్‌లో చెప్పారు. అలా కాకుండా ఉండాలంటే వెంటనే కేవైసీ అప్‌డేట్ చేయాలని సూచించారు. దీంతో వైద్యుడు తాను బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో అప్‌డేట్ చేయిస్తానని తెలిపాడు. కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేదని, తాము



పంపించే యాప్ డౌన్‌లోడ్ చేసుకొని కేవైసీ చేసుకోవచ్చని చెప్పారు. దీంతో వారు చెప్పినట్లు ఆయన యాప్ డౌన్‌లోడ్ చేశారు. అందులో ఏటీఎం కార్డు నెంబరు లోడ్ చేయాలని సూచించారు. అలా నెంబరు ఎంటర్ చేసిన తర్వాత ఆయన ఫోన్‌కు ఓటీపీ వచ్చింది. ఓటీపి నెంబరు చెప్పాలని ఫోన్ చేసిన వ్యక్తి కోరడంతో వైద్యుడు నెంబరు చెప్పారు. ఆరోజు సాయంత్రానికి ఏటీఎం కార్డు బ్లాక్ అయింది. దీంతో వైద్యుడు మరునాడు బ్యాంకుకి వెళ్లి ఏటీఎం కార్డు బ్లాక్ అయిన విషయం బ్యాంకు అధికారులకు తెలిపాడు. మరో కొత్త ఏటీఎం కోసం దరఖాస్తు నింపి ఇవ్వాలని, వారం రోజుల్లోగా ఏటీఎం కార్డు ఇంటికి వస్తుందని బ్యాంకు సిబ్బంది చెప్పారు. ఇంటికి వచ్చేసిన వైద్యుడు బుధవారం డబ్బుల కోసం బ్యాంకుకు వెళ్లాడు. ఆయన ఖాతా నుంచి రూ.77,86,727 మాయమైనట్లు తెలుసుకొని బ్యాంకు అధికారులు, పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో ఇదే భారీ సైబర్ దోపిడీ అని చెబుతున్న పోలీసులు బెంగాల్‌కు చెందిన కొందరు ఈ దోపిడీ చేసినట్లు భావిస్తున్నారు. ఎక్కువ డబ్బుల ఆశ చూపించి. అలాగే, తన ఖాతా నుంచి రూ.52 లక్షలు మాయమైనట్లు మరో ఆయుర్వేద వైద్యుడు ఠాణాలో ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. నైజీరియాకు చెందిన బీమా సంస్థ ఎక్కువ మొత్తం ప్రలోభ పెట్టడంతో ఆయుర్వేద వైద్యుడు తొలుత రూ.30 లక్షలు తన ఖాతా నుంచి బీమా సంస్థకు బదిలీ చేశారు. కొద్ది రోజుల తర్వాత ఆయన తన బ్యాంకు ఖాతా పరిశీలించగా బదిలీ చేసిన మొత్తం కాకుండా మరో రూ.22 లక్షలు బీమా సంస్థకు అదనంగా బదిలీ అయినట్లు తేలింది. దీంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. బీమా సంస్థపై దర్యాప్తు చేయగా అది నైజీరియాకు చెందిన నకిలీదిగా నిర్ధరణ అయింది. ఈ రెండు కేసులపై దర్యాప్తు కొనసాగిస్తున్నామని పోలీసులు తెలిపారు.

# బ్యాంకు లాకర్లపై 6నెలల్లో మార్గదర్శకాలివ్వండి

### ఆర్‌బీఐకి సుప్రీం ఆదేశాలు




**దిల్లీ:** లాకర్ల నిర్వహణలో బ్యాంకులు నామమాత్రంగా వ్యవహరించడానికి వీల్లేదని.. ఆరు నెలల్లోగా దీనిపై మార్గదర్శకాలు జారీ చేయాలంటూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ)కు సుప్రీం కోర్టు శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. లాకరు సదుపాయాల నిర్వహణలో బ్యాంకులు తీసుకునే తప్పనిసరి చర్యలను అందులో పేర్కొనాలని తెలిపింది. 'నగదు రహిత ఆర్థిక వ్యవస్థగా మారుతున్న నేపథ్యంలో చాలా మంది తమ ఆస్తులను తమతో ఉంచుకోవడానికి సంకోచిస్తున్నారు. దీంతో లాకర్ల సేవలకు గిరాకీ పెరుగుతోంది. ప్రతి బ్యాంకూ తప్పనిసరిగా అందివ్వాల్సిన సేవగా ఇది మారింద'ని న్యాయమూర్తులు జస్టిస్ ఎం.ఎం. శాంతనగౌడర్, జస్టిస్ వినీత్ శరణ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. చేతులు కడిగేసుకుంటే కుదరదు...'సాంకేతికత పెరుగుతున్నందున తాళాలతో నిర్వహించే లాకర్ల నుంచి ఎలక్ట్రానిక్ లాకర్ల వైపు మనం మారుతున్నాం. అయితే సాంకేతికతను దుర్వినియోగం చేసి వినియోగదార్లకు తెలియకుండా, వారి అనుమతి లేకుండా లాకర్లను తెరిచే అవకాశమూ లేకపోలేదు. బ్యాంకును పూర్తిగా విశ్వసించే ఖాతదార్లు తమ ఆస్తులను లాకర్లలో ఉంచుతారు. కాబట్టి బ్యాంకులు తమకు సంబంధం లేదన్నట్లు ఈ విషయంలో చేతులు కడిగేసుకుంటే కుదరద'ని కోర్టు తేల్చిచెప్పింది. 'బ్యాంకులు అలా చేస్తే వినియోగదారు రక్షణ చట్ట నిబంధనలను ఉల్లంఘించినట్లే అవుతుంది. అంతే కాదు.. వినియోగదార్ల విశ్వాసం దెబ్బతింటుంది. అది వర్ధమాన ఆర్థిక వ్యవస్థ అయిన మన ప్రతిష్ఠకే భంగమ'ని పేర్కొంది. లాకర్లలో ఉన్న వస్తువులు పోయినా.. లేదా దెబ్బతిన్నా బ్యాంకుల బాధ్యత ఏమిటన్న విషయంలో సరైన నిబంధనలను ఆర్‌బీఐ జారీ చేయాలనీ సుప్రీం తెలిపింది.

## 'ఉప్పెన'కు రాకపోవడానికి కారణమదే:



**హైదరాబాద్:** మెగా కాంపౌండ్ నుంచి ఎవరైనా కొత్త హీరో ఇండస్ట్రీలోకి అడుగుపెడుతున్నారంటే అతన్ని సపోర్ట్ చేయడానికి కుటుంబమంతా కలిసి ప్రీరిలీజ్, ఆడియో వేడుకలకు రావడం ఎన్నో సందర్భాల్లో తెలుగు ప్రేక్షకులు చూశారు. అయితే, కొన్నిరోజుల క్రితం జరిగిన 'ఉప్పెన' ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు మెగాస్టార్ చిరంజీవి మాత్రమే ముఖ్య అతిథిగా హాజరై నటీనటులు, చిత్రబృందానికి అభినందనలు తెలిపారు. చిత్రబృందంపై ప్రశంసల జల్లు కురిపించారు. ప్రీరిలీజ్ వేడుకకు తమ కుటుంబానికి చెందిన హీరోలు హాజరు కాకపోవడానికి గల కారణాన్ని నాగబాబు వెల్లడించారు."ఉప్పెన' ప్రీరిలీజ్ వేడుకకు మా కుటుంబమంతా రాకపోవడానికి ప్రత్యేకమైన కారణమంటూ ఏమీ లేదు. వైష్ణవ్‌ని సోలోగానే ప్రెజెంట్ చేయాలని మేము అనుకున్నాం. అందుకే మా ఫ్యామిలీ నుంచి అన్నయ్య తప్ప మరెవరూ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు రాలేదు. ఆఖరికి వైష్ణవ్ తేజ్ సోదరుడు సాయిధరమ్ తేజ్ కూడా ఆ వేడుకల్లో భాగం కాలేదు. మా అందరికీ మార్గదర్శి అన్నయ్యే కాబట్టి ఆయనే ఆ ఫంక్షన్‌కు ముఖ్యఅతిథిగా వెళ్లారు' అని నాగబాబు ఇటీవల వివరించారు. 'ఉప్పెన' విడుదలయ్యాక ప్రమోషన్స్‌లో భాగంగా బయటకు వచ్చిన మెగా కజిన్స్ స్పెషల్ చిట్‌చాట్ వీడియో ప్రేక్షకులను అలరించింది. ఇటీవల జరిగిన ఈ సినిమా విజయోత్సవ వేడుకల్లో రామ్‌చరణ్ సందడి చేసిన విషయం తెలిసిందే. ఇక, సినిమా విషయానికి వస్తే ప్రేమికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫిబ్రవరి 12న 'ఉప్పెన' ప్రేక్షకుల ముందుకు వచ్చింది. వైష్ణవ్ తేజ్, కృతిశెట్టి జంటగా నటించిన ఈ చిత్రాన్ని బుచ్చిబాబు తెరకెక్కించారు. ఫీల్‌గుడ్ లవ్ స్టోరీగా విడుదలైన ఈ సినిమా మంచి వసూళ్లను రాబట్టి బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది.

## తెలంగాణలో కొత్తగా 157 కరోనా కేసులు



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో నిన్న రాత్రి 8గంటల వరకు కొత్తగా 157 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. దీంతో మొత్తం ఇప్పటి వరకు నమోదైన కేసుల సంఖ్య 2,97,435కి చేరింది. ఈమేరకు వైద్య ఆరోగ్యశాఖ శనివారం ఉదయం బులిటెన్ విడుదల చేసింది. రాష్ట్రంలో నిన్న కరోనాతో ఎవరూ మరణించలేదు. కరోనా బారి నుంచి నిన్న 157 మంది కోలుకున్నారు. దీంతో ఇప్పటివరకు కోలుకున్న బాధితుల సంఖ్య 2,94,097కి చేరింది. రాష్ట్రంలో ప్రస్తుతం 1,715 యాక్టివ్ కేసులు ఉన్నాయని, వారిలో 649 మంది హోం ఐసోలేషన్‌లో చికిత్స పొందుతున్నారని వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. తెలంగాణలో ఇప్పటి వరకు నిర్వహించిన కరోనా పరీక్షల సంఖ్య 84,33,333కి చేరింది.

## కన్నీళ్లు పెట్టిన అల్లరి నరేష్

ఎనిమిదేళ్ల తర్వాత విజయం దక్కడంతో కథానాయకుడు అల్లరి నరేష్ భావోద్వేగానికి గురయ్యారు. కన్నీళు పెట్టుకున్నారు. ఆయన కథానాయకుడిగా, విజయ్ కనకమేడల దర్శకత్వంలో తెరకెక్కిన 'నాంది' శుక్రవారం విడుదలైంది. ఈ సినిమాతోపాటు అల్లరి నరేష్ నటన ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో సినిమా విజయోత్సవాన్ని నిర్వహించారు. ఇందులో తండ్రిగా నటించిన దర్శకుడు, నటుడు దేవిప్రసాద్‌ని హత్తుకుని కన్నీళ్లు పెట్టుకున్నారు నరేష్. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ "2012 ఆగస్టులో 'సుడిగాడు' విడుదలైంది. అది కెరీర్‌లో పెద్ద విజయాన్ని అందుకున్న చిత్రమిది. ఆ తర్వాత విజయానికి ఎనిమిదేళ్లు పట్టింది. వరుసగా ఎనిమిదేళ్లు పరాజయాల్లో ఉన్నా..

# వైభవంగా చెర్వుగట్టు రామలింగేశ్వరుడి కల్యాణం



**నార్కట్‌పల్లి గ్రామీణం:** నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టులో రామలింగేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఈ తెల్లవారుజామున శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మాఘ శుద్ధ సప్తమి, రథసప్తమి సందర్భంగా వేడుకను కనుల పండువగా నిర్వహించారు. దేవేరితో కలిసి నంది వాహనరూఢుడైన స్వామివార్లను ఆలయ వీధుల్లో ఊరేగించారు. అనంతరం అర్చకులు కల్యాణ క్రతువును మంత్రోచ్చారణల నడుమ వైభవంగా చేశారు. రథసప్తమి నాడు చెరువుగట్టు ఆలయాన్ని సందర్శించుకుంటే సూర్యభగవానుణ్ని దర్శించుకున్న ఫలం దక్కుతుందన్నది భక్తుల నమ్మకం. దీంతో రామలింగేశ్వరుడి కల్యాణ వేడుకను తిలకించేందుకు భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి చేరుకొని ఆధ్యాత్మిక అనుభూతిని పొందారు. కోవెల పరిసరాలు శివనామస్మరణతో మార్మోగాయి. ఇవాళ సాయంత్రం దేవతామూర్తులకు తెప్పోత్సవం నిర్వహించనున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయానికి వస్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.



పల్లెవెలుగు
తెలుగు దిన పత్రిక
ఆదివారం , 21 ఫిబ్రవరి, 2021

# 5 రాష్ట్రాల్లో కరోనా విజృంభణ

## భద్రతా ప్రమాణాలు మరవొద్దని కేంద్రం

**ఢిల్లీ:** దేశంలో గత కొన్ని రోజులుగా కరోనా కేసులు మళ్లీ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. అయితే దేశవ్యాప్తంగా వైరస్ వ్యాప్తి కట్టడిలోనే ఉన్నప్పటికీ మహారాష్ట్ర, కేరళ, పంజాబ్, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో మాత్రం రోజువారీ కేసులు గణనీయంగా పెరుగుతున్నాయని కేంద్ర ఆరోగ్యశాఖ శనివారం వెల్లడించింది. ఇలాంటి పరిస్థితుల్లో ఆయా రాష్ట్రాలు జాగ్రత్తగా ఉండాలని, వ్యాప్తిని అరికట్టే నిబంధనలు పాటించడంలో అలసత్వం ప్రదర్శించొద్దని సూచించింది. "గత వారం రోజులుగా కేరళలో రోజువారీ కేసులు అత్యధికంగా ఉంటున్నాయి. ఇక మహారాష్ట్రలోనూ అదే పరిస్థితి ఉంది. గడిచిన 24 గంటల్లో దేశంలో నమోదైన కొత్త కేసుల్లో 75.87శాతం ఈ రెండు రాష్ట్రాల్లోనే ఉన్నాయి. వీటితో పాటు పంజాబ్, చత్తీస్‌గఢ్‌లలోనూ రోజువారీ కేసులు పెరుగుతున్నాయి. ఫిబ్రవరి 13 నుంచి మధ్యప్రదేశ్‌లో కొత్త కేసుల సంఖ్య అధికమవుతోంది" అని కేంద్ర ఆరోగ్యశాఖ ఓ ప్రకటనలో తెలిపింది. కరోనా మళ్లీ విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కేంద్రం సూచించింది. కరోనా వ్యాప్తి చైన్‌ను విడగొట్టేందుకు గానూ.. మాస్కులు ధరించడం, సామాజిక దూరం వంటివి పాటించాలని, అప్పుడే వైరస్‌ను కట్టడిచేయగలమని పేర్కొంది. 18 రాష్ట్రాల్లో సున్నా మరణాలు..ఇక గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో కరోనా మరణాలు సున్నాగా ఉన్నాయని ఆరోగ్యశాఖ వెల్లడించింది. తెలంగాణ, హరియాణా, జమ్మూకశ్మీర్, ఝూర?ండ్, హిమాచల్ ప్రదేశ్, అసోం, చండీగఢ్, లక్షద్వీప్, మణిపూర్, మేఘాలయ, లద్దాఖ్, మిజోరం, సిక్కిం, నాగాలాండ్, అరుణాచల్‌ప్రదేశ్, అండమాన్ నికోబార్ దీవులు, దాద్రానగర్ హవేలీ-దయ్యూదామన్‌లలో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి శనివారం ఉదయం 8 గంటల వరకు ఒక్క కరోనామరణంకూడా నమోదుకాలేదు.

# ఆయుర్వేద రంగంలో 90శాతం వృద్ధి!



**ఢిల్లీ:** కరోనా వైరస్ విజృంభణ నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా ఆయుర్వేదానికి ఆమోదం పెరగడంతో పాటు దాదాపు ఈ రంగంలో 90శాతం వృద్ధి కనిపించిందని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ హర్షవర్ధన్ పేర్కొన్నారు. ఈ రంగంలో భారీ పెట్టుబడులు రావడంతో పాటు ఎగుమతులు కూడా భారీగా పెరిగినట్లు చెప్పారు. పతంజలి సంస్థ తయారు చేసిన కొవిడ్ మందును ధ్రువీకరించే పరిశోధనా పత్రాన్ని కేంద్ర మంత్రి హర్షవర్ధన్ విడుదల చేశారు.'అధికారిక లెక్కల ప్రకారం రూ.30వేల కోట్ల టర్నోవర్ ఉన్న ఆయుర్వేద రంగం, 15 నుంచి 20శాతం వార్షిక వృద్ధి సాధిస్తోంది. అయితే, ఇవి కొవిడ్‌కు ముందున్న లెక్కలు. కానీ, కొవిడ్ తర్వాత ఆయుర్వేద రంగం 50 నుంచి 90శాతం వృద్ధి చెందింది' అని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి హర్షవర్ధన్ స్పష్టంచేశారు. ఆయుర్వేద విభాగంలో కేవలం ఎగుమతులే కాకుండా, విదేశీ పెట్టుబడులు గణనీయంగా పెరిగాయన్నారు. భారత్‌తో పాటు ప్రపంచం మొత్తం ఆయుర్వేదకు ఆమోదం తెలుపుతున్నాయనే విషయం వీటివల్ల స్పష్టమవుతోందని హర్షవర్ధన్ పేర్కొన్నారు. కొవిడ్ మహమ్మారి విజృంభిస్తోన్న వేళ 140 ప్రాంతాల్లో 109 రకాల అధ్యయనాలను ఆయుష్ మంత్రిత్వశాఖ చేపట్టిందని.. వాటి ఫలితాలు ఆశాజనకంగా కనిపించాయని తెలిపారు.ఆయుర్వేదతోనే ఎక్కువ ప్రయోజనంఆధునిక వైద్యం అందరికీ అందుబాటులోకి వచ్చినప్పటికీ ఆయుర్వేద ఔషధాలు కూడా ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని కేంద్ర మంత్రి హర్షవర్ధన్ పేర్కొన్నారు. తాను స్వయంగా ఆధునిక వైద్యశాస్త్రం(%జుచీ% విభాగం)లో ప్రాక్టీస్ చేసినప్పటికీ, ఆయుర్వేదను చదివానని చెప్పారు. తద్వారా ఆయుర్వేదం అందరికీ ఎంతో ప్రయోజకరంగా ఉంటుందనే నిర్ధారణకు వచ్చినట్లు హర్షవర్ధన్ అభిప్రాయపడ్డారు. శాస్త్రీయ, ఆధునిక పద్ధతిలో ఆయుర్వేదం మరోసారి పునః వైభవాన్ని సంపాదించాలని కేంద్ర మంత్రి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయుర్వేద విశ్వవ్యాప్తంగా చేయడంలో బాబా రాందేవ్, పతంజలి బృందం చేస్తోన్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హర్షవర్ధన్‌తో పాటు కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ పాల్గొన్నారు.ఇదిలాఉంటే, కరోనాకు ఆయుర్వేద ఔషధాన్ని తీసుకువచ్చినట్లు కొన్ని నెలల క్రితం పతంజలి ఆయుర్వేద సంస్థ ప్రకటించింది. 'కరోనిల్' పేరుతో ఈ మందును మార్కెట్‌లోకి తీసుకువచ్చామని..ఇది 14 రోజుల్లోపే కరోనా నియంత్రించే అవకాశాలున్నాయని పేర్కొంది. అయితే, ఎటువంటి పరిశోధనా, ఆధారాలు లేకుండా కొవిడ్ ఔషధాన్ని పతంజలి తీసుకువచ్చిందనే ఆరోపణలు వచ్చాయి. దీంతో ఇందుకు సంబంధించిన పరిశోధనా పత్రాన్ని తాజాగా కేంద్ర మంత్రి సమక్షంలో పతంజలి విడుదల చేసింది.

# ఆ గ్రామంలో యువతకు పెళ్లి కావట్లేదు.

ఆ గ్రామంలో యువతకు పెళ్లి కలగానే మిగిలిపోతోంది. ఎందుకని? ఏమైనా ఆరోగ్య సమస్యలా? అనుకుంటే మీరు పొరపాటు పడ్డట్లే. రవాణా సదుపాయాలు లేని కారణంగానే ఆ ఊరితో ఎవరూ చుట్టరికం కలుపుకుందామనుకోవడం లేదు. బిహార్‌లోని తారాబడి గ్రామం.. పశ్చిమబెంగాల్, బిహార్ సరిహద్దుల్లో ఉంటుంది. దాదాపు 800 మంది వరకు ఇక్కడ ముస్లిం జనాభా ఉంది. ఊరు చుట్టూ నదులే. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో కనీస సదుపాయాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ వాగ్దానాలు చేసినప్పటికీ తారాబడి గ్రామం మాత్రం అందుకు నోచుకోలేదు. దీంతో ఆ గ్రామంలోని యువతని వివాహం చేసుకోవడానికి చుట్టుపక్కల గ్రామాల వారు సైతం అనాసక్తి కనబరుస్తున్నారు. తమ బంధువుల ఇళ్లకు వెళ్లలేకపోతున్నామని గ్రామస్థులు ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకపోయింది. రాజకీయ నాయకులు తరచూ నమ్మబలుకుతూ.. తమ గ్రామానికి కనీస సదుపాయాలు కల్పించకపోవడంపై గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాగ్దానాలు ఎన్నో చేసినా కనీసం ఒక్క వంతెన నిర్మించలేదని వాపోతున్నారు.

# ఫైన్‌కు బదులు కిస్.. అధికారిపై వేటు

**లిమా:** అసలే ఇది కరోనా కాలం. ఈ మహమ్మారితో వణుకుతున్న అనేక దేశాలు కఠిన లాక్‌డౌన్ అమలు చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కొవిడ్ నిబంధనలను ఉల్లంఘించిన ఓ మహిళపై చర్యలు తీసుకోవాల్సిన ఓ అధికారి జరిమానాకు బదులు ఆమెకు ముద్దు పెట్టి సస్పెండ్‌కు గురికావడం చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటన పెరూ రాజధాని లిమాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. కరోనా నిబంధనల ఉల్లంఘనకు పాల్పడిన ఓ మహిళను పోలీస్ అధికారి అడ్డుకున్నారు. అయితే, ఫైన్ నుంచి తప్పించుకొనేందుకు ప్రయత్నించే క్రమంలో ఆ మహిళ అతడికి చాలా దగ్గరిగా వెళ్లింది. ఫైన్‌కు బదులు అతడిని ముద్దుకు ఒప్పించేందుకు యత్నించింది. ఈ క్రమంలో తొలుత అతడు నిరాకరించినా ఆ తర్వాత కొద్ది సెకెన్లలోనే మనసు మార్చుకొని ఆమెను ముద్దు పెట్టుకోవడం సీసీటీవీ ఫుటేజీలో రికార్డయింది. ఈ వీడియో వైరల్ కావడంతో మిరాఫ్లోర్స్ మేయర్ లూయిస్ మొలినా దృష్టికి వెళ్లింది. దీంతో అతడి నిర్వాకంపై ఆగ్రహం వ్యక్తంచేసిన మేయర్.. ఆ పోలీస్ అధికారిని సస్పెండ్ చేయాలని నిర్ణయించారని సిటిజన్ సెక్యూరిటీ ఇంఛార్జి ఐబెరో రాడ్‌గ్రూయిజ్ తెలిపారు. ప్రస్తుతం విచారణ జరుగుతోందని పేర్కొన్నారు.ఈ ఘటనలో అధికారి అనేక ఉల్లంఘనలకు పాల్పడ్డాడని మేయర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆ మహిళ కూడా భౌతిక దూరం నిబంధనల్ని ఖాతరు చేయకపోగా.. ఆమె దగ్గరకు వచ్చేందుకు అతడు అనుమతించాడన్నారు. ఆ మహిళను ముద్దు పెట్టుకొనేందుకు అధికారి మాస్క్ కూడా తీయడంపైనా మండి పడినట్టు అక్కడి మీడియా పేర్కొంది. గతంలో ఇలాంటి ఘటనలు జరగలేదని, అతడి చర్య చాలా తీవ్రమైనది గనకే సస్పెండ్ అయినట్టు అధికారులు తెలిపారు. మరోవైపు, లాటిన్ అమెరికా దేశాల్లో కరోనా కేసులను పరిశీలిస్తే పెరూలోనే వైరస్ తీవ్ర ఎక్కువగా ఉంది. ఇప్పటికే 1.2మిలియన్ల కేసులు నమోదు కాగా.. ఇప్పటివరకు 44వేల మంది ఈ వైరస్ ప్రభావంతో ప్రాణాలు కోల్పోయారు.

# నేను ఎక్కడికీ పారిపోలేదు: పుట్ట మధు



**మంథని:** హైకోర్టు న్యాయవాది వామన్‌రావు దంపతుల హత్య కేసులో పోలీసుల కన్నా మీడియానే అత్యుత్సాహం ప్రదర్శిస్తోందని పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు ఆరోపించారు. మీడియా చేస్తున్న అసత్య ప్రచారానికి కాంగ్రెస్ నేతలు తోడయ్యారని విమర్శించారు. మంథనిలో తెరాస సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన కొన్ని మీడియా సంస్థలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కేసుకు సంబంధించి పోలీసులు చేయాల్సిన దర్యాప్తును ఆ సంస్థలే చేస్తున్నట్లుగా ఉందన్నారు. న్యాయవాద దంపతుల హత్య జరిగిన తర్వాత తాను మంథనిలో ఉండడం లేదని.. ముఖం చాటేశానని కొన్ని పత్రికలు, టీవీ ఛానళ్లు అసత్య ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. తాను ఎక్కడికీ పారిపోలేదని.. మంథనిలోనే ఉన్నానని స్పష్టం చేశారు."ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల అపాయింట్‌మెంట్లు నేను అడగలేదు. నేను ఎవరికోసం ఎదురుచూడలేదు. హత్య జరిగిన రోజు నుంచి ఇవాళ్టి వరకు మంథని నియోజకవర్గంలోనే ఉన్నా. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో పాలు పంచుకుంటున్నాను. కాంగ్రెస్ నేతలకు తొత్తుగా మారి అమ్ముడుపోయిన కొన్ని మీడియా సంస్థలు, టీవీ ఛానళ్లు నాపై అసత్య ఆరోపణలు చేస్తున్నాయి. ఆ మీడియా సంస్థలే నన్ను లోపలికి పంపించేందుకు తాపత్రయపడుతున్నాయి. నా కుటుంబం, నాపై ఎందుకు కక్ష కట్టారో అర్థం కావడం లేదు. నేను మోసగాడ్ని కాదు. నేను, నా కుటుంబం ప్రజల కోసమే జీవితాలను అంకితం చేశాం. ఈ హత్యకు సంబంధించి పోలీసుల విచారణ అనంతరం హైదరాబాదులో అన్ని ఆధారాలతో మీడియాతో మాట్లాడతాను" అని పుట్ట మధు తెలిపారు.

# పుట్టలో ఇంకెందరో!

**మలుపులు తిరుగుతున్న న్యాయవాదుల హత్య కేసు**
**జడ్పీ ఛైర్మన్ మేనల్లుడిని విచారిస్తున్న మంథని పోలీసులు**
**బయటకు వస్తున్న కుంట శ్రీను, బిట్టు శ్రీను బాధితులు**

**పెద్దపల్లి:** న్యాయవాదులు వామన్‌రావు, నాగమణి దంపతుల హత్య కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. ఇప్పటికే అరెస్టయిన నిందితులు కుంట శ్రీనివాస్ (ఏ1), చిరంజీవి (ఏ2), అక్కపాక కుమార్ (ఏ3)లను పోలీసులు విచారిస్తున్న క్రమంలో మరిన్ని అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. వామన్‌రావు స్వగ్రామంలో నెలకొన్న ఆలయ, భూ తగాదాలే దంపతుల హత్యకు ప్రధాన కారణమని ఐజీ నాగిరెడ్డి పేర్కొన్నారు. అయితే పాతకక్షలేమీ లేవని, రాజకీయ ప్రమేయంతోనే ఈ దారుణానికి పాల్పడ్డారని వామన్‌రావు తండ్రి ఆరోపిస్తున్నారు. హత్య చేసేందుకు కారు, కత్తులు, డ్రైవర్‌ను సమకూర్చిన ఆరోపణలపై జడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్ మేనల్లుడైన బిట్టు శ్రీనును పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకొన్నారు.

**బిట్టు.. మధ్యాహ్నం వరకు బయటే**

బిట్టు శ్రీనును మంథని పోలీస్‌స్టేషన్‌లో సీపీ సత్యనారాయణ ఆధ్వర్యంలో విచారిస్తున్నారు. నిందితులకు కారు, కత్తులు ఎందుకిచ్చారు? ఎవరైనా హత్య చేయాలని చెప్పారా? సుపారీ ఇచ్చారా? అన్న కోణంలో విచారణ చేపట్టారు. శుక్రవారం ఉదయం నుంచి మంథనిలోనే తిరిగిన అతడిని మధ్యాహ్నం అదుపులోకి తీసుకోవడం విమర్శలకు తావిస్తోంది. 2013 వరకు బిట్టు శ్రీనుపై రౌడీషీట్ ఉండగా ఆ తర్వాత ఎత్తివేశారు. అతడిపై పలు భూ తగాదా కేసులున్నట్లు సమాచారం.

**పుట్ట మధుపై కేసులో బెదిరించారు..**

మంథనిలో రౌడీయిజం చెలాయిస్తున్న కుంట శ్రీనివాస్, బిట్టు శ్రీనులను పోలీసులు విచారిస్తుండటంతో వారి బాధితులు ఒక్కొక్కరు బయటకు వస్తున్నారు. మాజీ వార్డు సభ్యుడు ఇనుముల సతీష్ శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ 2018లో పుట్ట మధూకర్ (ప్రస్తుత జడ్పీ ఛైర్మన్) ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఆయన అక్రమాస్తులపై హైకోర్టులో తాను కేసు వేయగా.. వామన్‌రావు, ఆయన భార్య నాగమణి వాదించారని తెలిపారు. ఆ కేసు వెనక్కి తీసుకోవాలంటూ కుంట శ్రీనివాస్, బిట్టు శ్రీనివాస్ బెదిరించారని, తాను ఒప్పుకోకపోవడంతో తనను హత్య చేసేందుకు సుపారీ మాట్లాడాడని సతీశ్ ఆరోపించారు. కుంట శ్రీనివాస్ మాటలతో ఆడియో అప్పట్లోనే బయటకు రాగా అప్పటి డీజీపీ, రామగుండం పోలీస్ కమిషనర్‌కు అందించి ఫిర్యాదు చేశానని చెప్పారు. కాని ఇప్పటివరకు దానిని తేల్చలేదన్నారు. తనతో పాటు నలుగురు వ్యక్తులను కుంట శ్రీను, బిట్టు శ్రీను లక్ష్యంగా చేసుకున్నారని, చివరకు వామన్‌రావును హత్య చేశారని చెప్పారు. మిగిలిన ఇద్దరిలో ఒకరిపై పోలీసులతో పీడీ యాక్టును నమోదు చేయించగా మరొకరిని లొంగదీసుకుని పార్టీలో చేర్చుకున్నారని చెప్పారు. తనకు ప్రాణహాని ఉందని సతీశ్ ఆందోళన వ్యక్తంచేశారు.

**మూడు రోజులముందే ప్రణాళిక?**

వామన్‌రావు దంపతుల హత్యకు మూడు రోజుల ముందుగానే ప్రణాళిక రచించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు బిట్టు శ్రీనుతో కుంట శ్రీను 25 సార్లు మాట్లాడినట్లు సమాచారం. ఈ కేసులో వ్యక్తిగత కక్షలే ఉన్నాయా? ఇంకేమైనా కారణాలున్నాయా? అనేది తెలియాల్సి ఉంది. వ్యక్తిగత కక్షలే అయితే జడ్పీ ఛైర్మన్ మేనల్లుడు వారికి కారు, డ్రైవరుతో పాటు కత్తులను ఎందుకు సమకూర్చాడు? అనేది తేలాల్సి ఉంది. ఈ హత్యోదంతంపై జడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్ ఇప్పటివరకు స్పందించలేదు. తన మేనల్లుడి విషయంలోనూ ఆయన మాట్లాడకపోవడం గమనార్హం.

**పుట్ట మధు ప్రోద్బలంతోనే : వామన్‌రావు తండ్రి కిషన్‌రావు**

గుంజపడుగు గ్రామంలో తమకు ఎలాంటి ఆలయ వివాదాలు, భూ తగాదాలు లేవని వామన్‌రావు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. పాతకక్షలేమీ లేవని.. జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు ప్రోద్బలంతోనే ఈ హత్యలు జరిగాయని తండ్రి కిషన్‌రావు, సోదరి శారద ఆరోపించారు. రాజకీయ ప్రమేయంతోనే తన కుమారుడు, కోడలిని అంతమొందించారని కిషన్‌రావు అన్నారు. కేసును స్థానిక అంశాలకు పరిమితం చేయాలని చూస్తున్నారని వాపోయారు. తనకు ఆరోగ్యం సరిగ్గా లేదని చెబుతున్నా పోలీసులు బలవంతంగా తనతో ఫిర్యాదు పత్రం రాయించారని కిషన్‌రావు తెలిపారు. ఏ1గా వసంతరావు, ఏ2గా కుంట శ్రీను, ఏ3గా అక్కపాక కుమార్‌ల పేర్లు చేర్చి కేసును తప్పుదోవ పట్టించారన్నారు. తాను తిరిగి న్యాయవాదుల ద్వారా వాంగ్మూలం ఇస్తానని ఆయన చెప్పారు.

**కత్తులు వెలికి తీయరా?**

న్యాయవాదుల హత్యకు ఉపయోగించిన కత్తుల్ని సుందిళ్ల బ్యారేజీలో పారేసినట్లు పోలీసులు తెలిపారు. కోర్టులో నిందితులను ప్రవేశపెట్టేముందు.. వాటిని సాక్ష్యంగా చూపాల్సి ఉంటుంది. అయితే పోలీసులు వాటిని వెతికే పని కూడా చేయలేదని బ్యారేజీ పరిసరాల్లో ఉండే వారు చెబుతున్నారు. బుధవారం పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న కుంట శ్రీను నింపాదిగా కనిపించాడని, హత్య చేసే సమయానికి రెండు గంటల ముందు కూడా ఎలాంటి భయం, బెరుకు లేకుండా కనిపించడం అనుమానాలకు తావిస్తోందని స్థానికులు తెలిపారు.


**నిందితులతో సీన్ రీకన్‌స్ట్రక్షన్?**

సెంటినరీకాలనీ, న్యూస్‌టుడే: న్యాయవాదులు హత్యకు గురైన కల్వచర్ల సమీపంలోని రహదారిపై శుక్రవారం సాయంత్రం నిందితులతో పోలీసులు సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేసినట్లు సమాచారం. కుంట శ్రీనివాస్, చిరంజీవి, అక్కపాక కుమార్, వసంత్‌రావులను దర్యాప్తు అధికారులు ఘటనా స్థలానికి తీసుకొచ్చి విచారించినట్లు తెలిసింది.

**కాంగ్రెస్ నేతలవి శవ రాజకీయాలు: -పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్**

కమాన్‌పూర్, న్యూస్‌టుడే: కాంగ్రెస్ నేతలు శవ రాజకీయాలు చేస్తూ లబ్ధి పొందాలని చూస్తున్నారని పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్ పేర్కొన్నారు. కమాన్‌పూర్ మండలకేంద్రంలో శుక్రవారం నిర్వహించిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మంథనిలో కాంగ్రెసేతర పార్టీలు తక్కువ కాలం అధికారంలో ఉన్నాయన్నారు. ఎక్కువ కాలం ఎమ్మెల్యేలుగా పని చేసిన కాంగ్రెస్ నేతలు తమకు ఎదురులేకుండా చూసుకుంటూ ఇతర పార్టీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని వ్యాఖ్యానించారు.

# అంగారకుడి మరిన్ని చిత్రాలు.. చూస్తారా!



**ఫ్లోరిడా:** అరుణ గ్రహం ఉపరితలం ఎలా ఉంటుందో ప్రపంచానికి చూపించింది అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా. అంగారకుడిపై జీవం ఆనవాళ్లను అన్వేషించేందుకు నాసా పంపిన పర్సెవరెన్స్ రోవర్ విజయవంతంగా ఆ గ్రహంపై దిగిన విషయం తెలిసిందే. తాజాగా అక్కడి నుంచి మరిన్ని ఫొటోలను రోవర్ భూమికి పంపింది. ఈ ఫొటోలను నాసా విడుదల చేసింది.కేబుళ్ల సాయంతో అంగారకుడి ఉపరితలంపై రోవర్ సురక్షితంగా దిగిన ఫొటోతో పాటు మరిన్ని చిత్రాలను నాసా విడుదల చేసింది. "ఏళ్ల తరబడి కన్న కలలు నిజమైన క్షణం. లక్ష్య సాధనలో ఇదో గొప్ప అడుగు" అని నాసా ఈ సందర్భంగా పేర్కొంది. ఈ చిత్రాలను ప్రపంచంతో పంచుకోవడం చాలా ఆనందంగా ఉందని, అసలైన విజయం సాధించినట్లు అనిపిస్తోందని నాసా ఫ్లైట్ సిస్టమ్ ఇంజినీర్ అరోన్ స్టెహురా ఆనందం వ్యక్తం చేశారు. మార్స్ 2020 ప్రాజెక్టులో భాగంగా గత ఏడాది జులై 30న ఫ్లోరిడాలోని కేప్ కెనావెరాల్ నుంచి పర్సెవరెన్స్‌ను నాసా ప్రయోగించింది. విశ్వంలో ఇది 203 రోజుల పాటు 47.2 కోట్ల కిలోమీటర్ల దూరం ప్రయాణించి శుక్రవారం తెల్లవారుజామున 2.25 గంటలకు అంగారక వాతావరణంలోకి ప్రవేశించింది. అంగారకుడి మధ్యరేఖ ప్రాంతానికి ఉత్తరాన రాళ్లు, రప్పలు, ఎత్తుపల్లాలతో కూడిన సంక్లిష్ట జెజెరో బిలంలో పర్సెవరెన్స్ దిగింది. వచ్చే రెండేళ్ల పాటు రోవర్.. తవ్వకాలు చేపట్టి నమూనాలను సేకరించనుంది. భవిష్యత్‌లో ఐరోపా అంతరిక్ష సంస్థతో కలిసి నాసా చేపట్టే ల్యాండర్, రోవర్ ప్రయోగాల ద్వారా ఆ నమూనాలను శాస్త్రవేత్తలు భూమికి తీసుకురానున్నారు. అరుణ గ్రహంపై గతంలో జీవం ఉందా లేదా అనేది తెలుసుకునేందుకు ఈ ప్రయోగం ఎంతగానో ఉపయోగపడనుంది. అరుణగ్రహంపై జీవజాలం ఉన్నట్లయితే.. దాదాపు 350 కోట్ల ఏళ్ల కిందట ఉండి ఉంటుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. 45 కిలోమీటర్ల వెడల్పు కలిగిన జెజెరో బిల ప్రాంతంలో నాడు నది, చెరువు ఉండేవని విశ్లేషిస్తున్నారు.

పల్లెవెలుగు
ఆదివారం, 21 ఫిబ్రవరి, 2021

# జీజీహెచ్‌కు పునర్వైభవం తీసుకొచ్చాం..



**పల్లెవులుగు ,కర్నూలు జిల్లాపరిషత్:** నగరంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని గుండె జబ్బుల విభాగంలో శనివారం అంజియోగ్రామ్ , స్టెంట్స్ ప్రారంభించారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో గుండెజబ్బుల విభాగంలోని కరోనా వైరస్ నియంత్రణలో భాగంగా కొన్ని రోజుల విరామం అనంతరం మళ్ళీ అంజియోగ్రామ్ , స్టెంట్స్ ప్రారంభించి అనంతరం ప్రభుత్వం సర్వజన వైద్యశాలలో పునర్వైభవం తీసుకువచ్చినట్లు తెలిపారు. 1.అంజియోగ్రామ్ : 85 2.స్టెంట్స్ : 22 3.ఫ్లోయూరో: 02 4.ఐవీసి హెల్ప్ అంజియోగ్రామ్ : 01 ఇప్పటివరకు చేసిన మొత్తం 110 గుండె జబ్బులు విభాగంలో పనిచేస్తున్న సిబ్బంది, డాక్టర్స్‌కు కేక్ కట్ చేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి హెడ్ నర్స్ వసంత స్టాఫ్ నర్సులు సలోమి, కళ్యాణి డాక్టర్ శశి వర్ధన్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి డాక్టర్ వినోద్ డాక్టర్ శివకృష్ణ మరియు పారామెడికల్ సిబ్బంది శివ, రమేష్, తదితరులు పాల్గొన్నట్లు, అడిషనల్ డీఎంఈ , గుండెజబ్బుల విభాగాధిపతి, డా.పి.చంద్రశేఖర్ తెలిపారు.

## "రెడ్యం" దంపతుల పరామర్శ



**పల్లెవెలుగు, కడప:** దువ్వూరు మండలం ముదిరేపల్లె గ్రామానికి చెందిన శ్రీమతి గువ్వల వెంకటలక్ష్మి అనారోగ్యంతో కడప రిమ్స్ కు చేరిందిలి తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి,ఆయన సతీమణి లక్ష్మీ ప్రసన్నలి లు శనివారం పరామర్శించి సరైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లను కోరారు. ఖాజీపేట మండలం రహమత్ ఖాన్ పల్లెకు చెందిన లితలసాని పెద్ద సుబ్బయ్య యాదవ్‌లి అనారోగ్యంతో కడప రిమ్స్ లో చేరారు .తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డిలి శనివారం ఆయనను పరామర్శించి సరైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లను కోరారు.

# అశ్వవాహనంపై ఊరేగిన





**పల్లెవెలుగు, కర్నూలు:** నగరంలోని పవిత్ర తుంగభద్రా నది తీరాన వెలసిన, సంకల్ బాగ్ హరిహర క్షేత్రంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా తొమ్మిదవ రోజు అశ్వవాహనం మీదదర్శన మిచ్చిన వైకుంఠవాసుడు , కలియుగ ప్రత్యక్షదైవము అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారి 15వ వార్షిక బ్రహ్మోత్సవాలు భాగంగా ఎనిమిదవరోజు 20/02/2021 శనివారం తెల్లవారుజామున 5,గం"లకు ఉద యాస్తమ సేవ, పంచామృత అభిషేకము, ధన్వంతరి హెూమ&, అనంతరం మహామంగళహారతి 2000 మందికి అన్న సంతర్పణ కార్యక్రమం జరిగినది. సాయంకాలం 4.30 నిం"లకు దీపాలంక రణ, భారతి రాఘవ నృత్య కేంద్రం విజయవాడ, డా"అపర్ణ ప్రసాద్ వారి శిష్య బృందముచే కూచిపూడి నృత్య ప్రదర్శణలు , సాయంకాలం 6 గంటలకు శ్రీవారు అశ్వ వాహనం మీద ఎన్. ఆర్. పేట, కొత్తపేట, ప్రకాష్ నగర్ పురవీధులలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. ఈ రథోత్సవ కార్యక్రమంలో వందల మంది భక్తులు పాల్గొని స్వామివారి సేవకు పునీతులు అయ్యారని కర్నూలు నగర బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కళ్లే. చంద్రశేఖర్ శర్మ కార్య దర్శి హెచ్‌కే. రాజశేఖర రావు, బ్రాహ్మణ సంఘం ప్రదాన సలహ దారులు హెచ్‌కే. మనోహరరావు కమిటి సభ్యులు పూజారులు కె. జి. ప్రభాకర రావు ,కె. విజయ సారధి,యం. రాజేష్ శర్మ, దేవేళ్ల విజయకుమారు , ప్రసన్న, గురురాజగారు,ఉమేష్ తెలిపారు.

# నెహ్రూ స్కూల్ ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలి

**ఎఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ- బీసీ,ఎస్సి,ఎస్టీ,మైనార్టీ విద్యార్థి,యువజనసమాఖ్య డిమాండ్**





**పల్లెవెలుగు, బనగానపల్లె :** బనగానపల్లె నెహ్రూ స్కూల్‌లో విద్యార్థిపై జరిగిన సంఘటనకు స్పందించి నాయకులు పరామర్శించారు. నడవలేని స్థితిలో ఉన్న అబ్దుల్ రజాక్ ను బనగానపల్లె లో తన నివాసంలో ఎంఈఓతో కలిసి పరామర్శించిన విద్యార్థి సంఘాల నాయకులు ముస్లిం విద్యార్థిని చితకబాదిన నెహ్రూ స్కూల్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరిన ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ధనుంజయుడు,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నిరంజన్, బీసీ,ఎస్సి,ఎస్టీ,మైనార్టీ విద్యార్థి,యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు శివకృష్ణ యాదవ్ముస్లిం విద్యార్థి అబ్దుల్ రజాక్ ను విచక్షణ రహితంగా కొట్టిన బనగానపల్లె నెహ్రూ స్కూల్ ప్రిన్సుపల్ రవితేజ రెడ్డిపై క్రిమినల్ కేసు,నమోదు చేసి,స్కూల్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈరోజు బనగానపల్లె లో అబ్దుల్ రజాక్ ను మండల విద్యాశాఖ అధికారులతో కలిసి అబ్దుల్ రజాక్ ను పరామర్శించి ఎంఈఓకి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ధనుంజయుడు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నిరంజన్, బీసీ,ఎస్సి,ఎస్టీ,మైనార్టీ విద్యార్థి,యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు శివకృష్ణ యాదవ్ లు తెలిపారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బనగానపల్లె లో నెహ్రూ స్కూల్ లో రోజుకు రోజుకు విద్యార్థులపై వేధింపులు మితిమీరిపోతున్నాయని చిన్న చిన్న కారణాలను అడ్డుపెట్టుకొని కావాలనే నెహ్రూ స్కూల్ ప్రిన్సుపల్ ముస్లిం విద్యార్థులను టార్గెట్ చేసి విచక్షణ రహితంగా కొట్టడం జరుగుతున్నదని అందుకు నిదర్శనమే నిన్న నెహ్రూ స్కూల్ లో చదువుతున్న 6వ తరగతి విద్యార్థి అబ్దుల్ రజాక్ అనే విద్యార్థిని విచక్షణ రహితంగా కొట్టడమే కాకుండా ఉదయం కొట్టి మళ్ళీ సాయంత్రం తిరిగి తన తండ్రి విద్యార్థిని ఇంటికి తీసుకొని పోవడానికి వచ్చేంత వరకు మతిస్థిమితం లేకుండా పడివున్న అబ్దుల్ రజాక్ ను ఎవరు పట్టించుకోకపోవడం చాలా దారుణమని వారన్నారు. మాతో వేలకు వేలు అధిక ఫీజులు కట్టించుకుంటు కూడా మాకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా మా పిల్లల్ని ఇలా కొట్టడం ఏంటని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని వారన్నారు. కావున అబ్దుల్ రజాక్ ను చితకబాదిన నెహ్రూ స్కూల్ ప్రిన్సుపల్ రవితేజ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేసి,వెంటనే అరెస్టు చేసి,,విద్యాశాఖాధికారులు తక్షణమే స్పందించి నెహ్రూ స్కూల్ గుర్తింపు ను రద్దు చేయాలని లేని పక్షంలో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి దశల వారిగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని,అప్పటికి చర్యలు తీసుకోకపోతే నెహ్రూ స్కూల్ ముందే నిరాహారదీక్షలకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్‌జిల్లా కార్యవర్గ సభ్యుడు హరికృష్ణ,దళిత సంఘం నాయకుడు రాముడు,ఎంఐఎం నాయకుడు అమ్మబ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎగువ అహోబిలం ఆలయానికి ఇన్వర్టర్ విరాళం



**పల్లెవెలుగు, ఆళ్లగడ్డ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఎగువ అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధికి కడప జిల్లా జాయింట్ కలెక్టర్ ధర్మ చంద్రారెడ్డి విరాళాన్ని ఇన్వర్టర్ ను విరాళంగా అందజేశారు. ఎగువ అహోబిలం లో కరెంటు లేని సమయంలో ఇబ్బందులు పడుతుండ టంతో ఇబ్బందుల ను తెలుసుకున్న కడప జెసి ధర్మ చంద్రారెడ్డి ఇన్వర్టర్‌ను మఠం మేనేజర్ వైకుంఠం కు అందజేశారు.

## సంక్షేమ పథకాలపై మహిళలకు అవగాహన



**పల్లెవెలుగు, బనగానపల్లె :** మండలం లోని డీఆర్‌డీఏ వైఎస్సార్ క్రాంతి పథం ఆఫీసులో ఎస్‌బీఐ బ్యాంకు నుండి 3 మహిళా సంఘాల గ్రూపులకు 24 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగినది. మహిళా సంఘ సభ్యులకు రికవరీ విధానము వివిధ రకాల జీవనోపాదులు ఎలా పెంపొందించుకోవాలి, అలాగే ఆదాయాభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించుకోవాలని , వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ బీమా మొదలగు సంక్షేమ పథకాల గురించి సభ్యులకు ఏపిఎం శ్రీనివాస్ అవగాహన కల్పించడం జరిగింది. డాక్టర్ అడ్డాకుల శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.

## ప్రసిడెంట్ చేతులమీదుగా ప్రమాణ స్వీకారం



**పల్లెవెలుగు, విజయవాడ:** ఆంధ్రప్రదేశ్ బీసీ వెల్ఫేర్ .జే. ఏ. సీ. ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ వెల్ఫేర్ జెఏసి స్టేట్ జనరల్ సెక్రటరీగా పెంటీ నాగరాజుని అంగిరేకుల ఆదిశేషు స్టేట్ ప్రెసిడెంట్ చేతులమీదుగా ప్రమాణ స్వీకారం చేయించడం జరిగినది . స్థానిక గాంధీ నగర్ ప్రెస్ క్లబ్ సమావేశంలో ఆదిశేషు మాట్లాడుతూ నాగరాజు ని జేఏసీలో లోకి ఆహ్వానిస్తూ అందరం కలిసి బి సి అభ్యున్నతికి శక్తి వంచన లేకుండా పోరాడుతామని, అదేవిధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మా 139 బీసీ కులాలకు అందే విధంగా తోడ్పాటు అందిస్తామని, బీసీలలో నిరక్షరాస్యులుగా ఉన్న వారందరినీ అక్షరాస్యులుగా మార్చేందుకు మా వంతు కృషి చేస్తామని,మా జేఏసీ చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ కోసం కృషి చేస్తామని ప్రాణత్యాగానికి వెనకాడబోమనిఈ విషయంపై రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి బీసీలను చైతన్యపరిచి అన్ని రాజకీయ పార్టీలను నిలదీయ పోతున్నామని అన్నారు. త్వరలో 139 బీసీ కులాలలో ఉన్న మేధావుల్ని, విద్యావంతులు లను డాక్టర్స్‌ని , ఇంజనీర్ లను , ప్రొఫెసర్ ని కలుపుకొని బీసీహక్కులనుకాపాడుకునేందుకు ఒక ప్రణాళిక ప్రకటిస్తామని అన్నారు. పెంటి నాగరాజు ( బీసీ వెల్ఫేర్ జేఏసి స్టేట్ జనరల్ సెక్రటరీ) మాట్లాడుతూ ఆదిశేషుకి కృతజ్ఞతలు తెలిపారు బీసీ వెల్ఫేర్ జేఏసీని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో కొల్లి జగన్ మోహన్ రావు. రాష్ట్ర ఉపాధ్యక్షులు.కోదాడ సత్య కుమార్. ముఖ్య సలహాదారు.పట్నాల హరిబాబు. బీసీ సంక్షేమ సంఘం. రాష్ట్ర కార్యదర్శి. పాల్గొన్నారు.

## ఆయకట్టు రైతులకు తూము ఏర్పాటు చేయాలి



**పల్లెవెలుగు, వెలుగోడు:** రామ సముద్రం చెరువు ఆయకట్టు రైతులను ఆదుకోవటానికి తూము ఏర్పాటు చేయాలని వైఎస్ ఆర్ సిపి నాయకులు తెలుగు గంగ ఉద్యోగి రాంబాబుకు శనివారం వినతిపత్రం అందజేశారు. వెలుగోడు కు చెందిన రామసముద్రం చెరువు కింద సుమారు 2వేల ఎకరాల ఆయకట్టు సాగు అవుతుంది. ఈ చెరువు కు కొండవాగు ద్వారా వచ్చే వర్షపునీరు ఆధారం. అతివృష్టి వస్తే పంటలు సరిగా పండక , పెట్టిన పెట్టుబడి కూడా రాని పరిస్థితి వల్ల రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారు. రిజర్వాయర్ ఉన్నా , నీరు అందని పరిస్థితి , ఈదుల చెరువు కు వన్ ఎల్ ఛానల్ ద్వారా , బోయరేవుల , మోతుకురు చెరువులకు మద్రాస్ కాల్వ ద్వారా నీటిని అందిస్తున్నారు. కావున తెలుగు గంగ అధికారులు ఈ సమస్యను ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లి , వన్ ఎల్ ఛానల్ కాల్వ మీద తూము ఏర్పాటు చేసి నీటిని కొండవాగు ద్వారా చెరువు కు మళ్లించే ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని వెలుగోడు గ్రామ సర్పంచ్ జయపాల్ , రైతు నాయకులు గోవిందు , శంకర్ రెడ్డి , లాయర్ ఆషిప్ ఖాన్ తదితరులు కోరారు.

## ఉత్సవ మూర్తులకు ఘనంగా పూజలు





**పల్లెవెలుగు, రుద్రవరం:** మండలంలోని టి లింగందిన్నె గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి శ్రీ ప్రహ్లాద వరద స్వామి ఉత్సవ మూర్తులు భక్తులతో ఘనంగా పూజలు అందుకున్నారు. పారువేట ఉత్సవాలు లో భాగంగా టి లింగందిన్నె గ్రామం చేరుకున్న ఉత్సవమూర్తులకు గ్రామ ప్రజలు సాంప్రదాయబద్ధంగా నూతన పట్టువస్త్రాలను సమర్పించగా పూజారులు నూతన పట్టు వస్త్రాలతో ఉత్సవమూర్తులను అలంకరించారు. పారువేట పల్లకి మొదటిరోజు గ్రామంలోని పలు తెలుపులపై కొలువు తీరగా భక్తులు భక్తిశ్రద్ధలతో పూలమాలలు కాయ కర్పూరం సమర్పించి ఘనంగా పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా తమ గ్రామం పాడిపంటలతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆశీర్వదించమని ఉత్సవమూర్తులను భక్తులు వేడుకున్నారు. పారువేట పల్లకి రాక సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

## ఇంటిముందుకే రేషన్ బియ్యం



**పల్లెవెలుగు బనగానపల్లె :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మేదో మనస్సు నుంచి వెలువడ్డ మరో ఆణిముత్యం లాంటి పథకం ఇంటివద్దకే నిత్యావసర సరుకుల పంపిణి కార్యక్రమం. మహిళలు కొందరు వృద్దులు నెత్తిమీద 25కేజీలు 30,35కేజీలు ఇలా రేషన్ కార్డులో వున్న విదంగా రేషన్ వేయించుకొని నెత్తిమీద పెట్టుకొని వెళుతుంటే ఆనాటి పాదయాత్రలో చూసి చెలించిన జగనన్న ఇంటివద్దకే రేషన్ సరుకుల పంపిణి చేస్తాం అని హామీ ఇవ్వడం జరిగింది. దాన్లో బాగంగా బనగానపల్లె పట్టణంలో ఇంటివద్దకే వెళ్లి ప్రజలకు రేషన్ అందించడం జరిగింది. ఈరోజు ఇంటివద్దకే వెళ్లి ప్రజలకు రేషన్ బియ్యం అందించడం జరిగింది ఈకార్యక్రమంలో లక్ష్మి సుబ్బలక్ష్మమ్మ జెడ్పిటిసి ఎస్.మహబూబ్ బాషా వైసీపీ కార్యకర్త ఏ కంబగిరి గౌండ ఓ బాలు తదితరులు పాల్గొన్నారు.

# 4 విడత ఎన్నికలకు పటిష్ట భద్రత ఏర్పాట్లు

- కర్నూలు జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి ఐపియస్
- 2 వేల 8 వందల మంది పోలీసులతో బారీ బందోబస్తు...పకడ్బందీ భద్రత.
- 104 పోలీసు రూట్ మొబైల్స్, 14 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సులు , అదనంగా ఎపిఎస్పీ బలగాలను కేటాయించాం.
- జిల్లా వ్యాప్తంగా 20 వేల మంది ట్రబుల్ మాంగర్స్‌ను ముందుగానే గుర్తించి బైండోవర్ చేశాం.
- ఎన్నికల విధులలో అందరూ అంకిత భావంతో పని చేయాలి.ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి.
- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటాం.





**పల్లెవెలుగు, ఎమ్మిగనూరు:** శనివారం ఎమ్మిగనూరులోని స్థానిక బాబు ఫంక్షన్ హాల్ లో ఎన్నికల బందోబస్తుకు విధులకు హాజరైన పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి ఐపియస్ గారు సమావేశం నిర్వహించి దిశా, నిర్దేశాలు జారీ చేశారు. ఇది వరకే జరిగిన 3 విడతల గ్రామపంచాయితీ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయన్నారు. 4 వ విడత ఎన్నికలు ప్రశాంతంగా జరిగేవిధంగా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల విధులకు వెళ్లే సిబ్బందికి బ్రీఫింగ్ అనేది చాలా ముఖ్యమన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే పోలీసు అధికారులు, సిబ్బంది, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సులు, పోలీసు రూట్ మొబైల్స్ లలో పని చేసే పోలీసు అధికారులు బాగా పని చేయాలన్నారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కేటాయించిన పోలీంగ్ కేంద్రాలలో పోటీ చేసే అభ్యర్ధులకు తగినవిధంగా పోలీసు అధికారులు ముందస్తుగా బ్రీఫింగ్ చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద , చుట్టుపక్కల ప్రజలను గుమిగూడడానికి అనుమతించకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. గెలిచినా, ఓడినా సమానంగా తీసుకోవాలని తెలియజేయాలన్నారు. గెలిచిన అభ్యర్ధులు ఊరేగింపులు, విజయోత్సవ ర్యాలీలు చేయకుండా నిషేధించాలన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి ఐపియస్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆదోని, మంత్రాలయం, ఎమ్మిగనూరు, ఆలూరు అసెంబ్లీలలో 4 వ విడత గ్రామపంచాయితీ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. సమస్యాత్మక, అతి సామస్యాత్మక ప్రాంతాలను గుర్తించి అదనపు పోలీసుబలగాలను ఏర్పాటు చేశామన్నారు. 4 వ విడత ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు గట్టి చర్యలు చేపట్టామన్నారు.ఎన్నికల బందోబస్తులో 4 గురు అడిషనల్ ఎస్పీలు , 18 మంది డిఎస్పీలు, 35 మంది సిఐలతో సహా మొత్తం 2,800 మంది పోలీసు అధికారులు ఈ బందోబస్తు విధులలో పాల్గొంటా రన్నారు.ఆదివారం 265 పంచాయితీలకు , 2,177 వార్డులకు 4 వ విడత ఎన్నికలు జరుగుతాయన్నారు. 104 రూట్ మొబైల్స్, 14 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సులు , అదనంగా ఎపిఎస్పీ బలగాలను కూడా కేటాయించామన్నారు. జిల్లా వ్యాప్తంగా 20 వేల మంది ట్రబుల్ మాంగర్స్ ను ముందుగానే గుర్తించి బైండోవర్ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో , అడిషనల్ ఎస్పీ గౌతమి సాలి ఐపియస్ గారు, ఎపిఎస్పీ కమాండెంట్ శ్రీ పి. రవిశంకర్ , అదనపు ఎస్పీ అడ్మిన్ శ్రీ మధుసుధన రావు , ఎఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీ రాధాకృష్ణ, డిఎస్పీలు శ్రీ వినోద్ కుమార్, శ్రీ మహేశ్వరరెడ్డి, శ్రీ రమణ, శ్రీ నరసింహా రెడ్డి, శ్రీ వెంకట్రామయ్య, శ్రీ చిదానంద రెడ్డి, శ్రీ రాజేంద్ర, శ్రీ మహబూబ్ భాషా, శ్రీ యుగంధర్ బాబు, శ్రీ శ్రీనివాసులు, శ్రీ సుధాకర్ రెడ్డి, శ్రీ వై. రవీంద్రా రెడి, శ్రీ శ్రీనివా సులు, అసిస్టెంట్ కమాండ్ శ్రీ అశోక్ కుమార్ రెడ్డి, ఎమ్మిగనూరు రూరల్ సిఐ శ్రీ మంజు నాథ్, ఎమ్మిగనూరు పట్టణ సీఐ శ్రీ శ్రీనివాస్ నాయక్, ఇతర సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## నేడు పోలింగ్....గోనెగండ్ల పంచాయతీ పీఠం ఎవరికి దాక్కేనో...?



**పల్లెవెలుగు ,గోనెగండ్ల :** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గోనెగండ్ల మండలంలో ప్రచారం శుక్రవారం తో ముగియనుంది.ప్రధాన రాజకీయ పార్టీలు అయిన వైసీపీ, టీడీపీ తమ మద్దతు దారులను ప్రకటించి వైసీపీ తరుపున సర్పంచ్ అభ్యర్థి గా పూజారి ఓబులయ్య వదిన పూజారి రామాంజినమ్మ, టీడీపీ తరుపున సర్పంచ్ అభ్యర్థి గా అడ్వాకేట్ పూజారి చంద్రశేఖర్ భార్య పూజారి హైమావతి,జనసేన పార్టీ తరుపున సర్పంచ్ అభ్యర్థి గా భీమేశ్వరీ,బి జె పి తరుపున సర్పంచ్ అభ్యర్థి గా కృష్ణ వేణి,బి ఎస్ పి తరుపున సర్పంచ్ అభ్యర్థి గా పసేద్దుల భాగ్యమ్మ,ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థులుగా మాల చిన్న లక్ష్మీ బరిలోకి ఉన్నారు.

**గోనెగండ్ల మేజర్ పంచాయతీ జనాభా మరియు ఓటర్లు..** మండలంలో మేజర్ గ్రామ పంచాయతీ అయిన గోనెగండ్లలో 2011 జనాభా లెక్కల ప్రకారం 16,691 మంది. జనాభా ఉన్నారు. ఇక ఓటర్లు 12,701 మంది ఉన్నారు. ఇందులో మగవారు 6,067 మంది, 6033 మంది స్త్రీ లు ఉన్నారు. ఇతరులు ఒకరు ఉన్నారు. గోనెగండ్లలో 18 మంది వార్థులకు వార్డు సభ్యులకు బరిలో ఉన్నారు.గోనెగండ్ల గ్రామ సర్పంచు రిజర్వేషన్ ఎస్సీ మహిళ కు ,18వార్డులకు రిజర్వేషన్స్ కేటాయించడం తో అన్ని వార్డులకు సభ్యులు పోటీలో ఉన్నారు.

**కులాల వారిగా ఓటర్లు...:** గోనెగండ్ల మేజర్ పంచాయతీ లో ఎస్ టి లు 69 మంది, ఎస్ సి లు 1,740 మంది, బీసీలు 9,792 మంది, ఇతరులు 500 మొత్తం 12,101 మంది ఓటర్లు ఉన్నారు. వార్డుకు 672 మంది ఓటర్ల చొప్పున 18 వార్డులు గా ఏర్పాటు చేశారు.

**పంచాయతీకి వచ్చే నిధులు..:** గోనెగండ్ల పంచాయతీ కి నిధులు సంవత్సరానికి ఒక కోటి మూడు లక్షల 30వేల వరకు రానున్నాయని అంచనా.సంవత్సరానికి ఇంటిపన్ను రూపంలో 4,200 ఇళ్లకు గాను రూ,,10లక్షల వరకు వస్తుందని అంచనా.ఇంకా నీటి కుళాయిలు 1,500 వరకు ఉన్నాయని ఒక్కొక్కదానికి సంవత్సరానికి పన్ను రూపంలో రూ,,600 చొప్పున రూ,,9 లక్షల వరకు వస్తుంది.స్టాంపు డ్యూటీ కింద సంవత్సరానికి రూ,,2 లక్షల 50వేలు,ఇక కమేల, బండి మెట్ట,సంత మార్కెట్ నుండి సుమారు ఒక లక్ష,పంచాయతీ కి గదుల బాడీగ రూపంలో రూ,,40వేలు,లైసెన్స్ రూపంలో రూ,,70వేలు,కేంద్రము నుండి రూ.80 లక్షల మేర నిధులు సంవత్సరానికి వస్తాయి.మొత్తం నిధులు సంవత్సరానికి రూ.కోటి 3 లక్షల 30 వేల వరకు విధులుసమకూరుతాయి. కొత్తగా కుళాయిలు వేసుకుంటే ఒకొక్క డిపాజిట్ రూ.5,600 వస్తుంది. ఇవి సాదారణ నిధులు గా పరిగణిస్తారు.

**గ్రామపంచాయతీ ఖర్చుల నిర్వహణ..:** గ్రామ పంచాయతీ ఆదాయంతో గ్రామానికి పన్నులు చెల్లించే ప్రజలు సొమ్ము తో గ్రామాభివృది కి వినియోగించాలి.కావున తాగునీటి సరఫరా కోసం 877 విధిలైట్లు,పారిశుద్ధ్య కార్మికులు 12మంది ఉన్నారు.వారి జీతం సంవత్సరానికి రూ.14 లక్షలు, చెత్త ఎత్తి వేసేందుకు 3 ట్రాక్టర్లు వాటి నిర్వహణ ఖర్చు గ్రామ పంచాయితీ నిధుల నుండి ఖర్చు చేయాల్సి ఉంది. వీటితో పాటు గ్రామంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించడం వంటి పనులు గ్రామ పంచాయితీ నిధులతో చేయాల్సి ఉంది.సంవత్సరానికి కోటి రూపాయలు వచ్చే గ్రామానికి 5 సంవత్సరాల పాటు 5 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి అభివృద్ధి చేయాల్సిన గ్రామం పై అందరి కళ్ళు ఉన్నాయి. మేజర్ గ్రామ పంచాయతీ పీఠం కోసం పోటీ రసవత్తరంగా ఉండబోతోందని చెప్పవచ్చు.వైసీపీ, టీడీపీ,బీజేపీ, జనసేన వంటి పార్టీలు తమ మద్దతుదారులను పోటీలో నిలబెట్టుకోని గెలుపు కోసం కృషి చేస్తున్నారు. ఇక ఇండిపెండెంట్ లు కూడా పంచాయతీ సర్పంచ్ పదవి దక్కించుకోవాలని పోటీ పడి ప్రచారం చేస్తున్నారు. ఏది ఏమైనా ఓటర్లు పోటీ దారులు వేసే ఉచ్చులోకి పడకుండా వారు ఇచ్చే మధ్యం, డబ్బులను తిరస్కరించి,గోనెగండ్ల గ్రామ పంచాయితీ కి మంచి అభ్యర్థిని ఎన్నుకోవాల్సిన బాధ్యత ఓటర్ల పైనే ఉంది.ఇది తెలియాలంటే నేడు జరిగే ఎన్నికల ఫలితాల కోసం ఎదురుచూడాలి.






## బుట్ట గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి

### మాల రంగ లక్ష్మి బండ్లయ్య



**పల్లెవెలుగు, దేవనకొండ:** మండలం దేవరకొండ మేజర్ గ్రామ పంచాయతీ అభివృద్ధి కోరుకునేవారు తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి మాల రంగ లక్ష్మికి బుట్ట గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కోరారు సర్పంచ్ అభ్యర్థి మాల రంగాలక్ష్మి శనివారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామ సమస్యలపై ప్రజల అవసరం మేరకు సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు గ్రామ ప్రజలు ఓటు విలువ తెలుసుకుని తమను ఆదరించాలని ఆమె కోరారు ముఖ్యంగా మండల కేంద్రంలో శాశ్వతంగా మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు అలాగే విద్య వైద్యం ఉపాధి అవకాశాల కల్పన కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు క్రీడలకు అవసరమైన స్థలాన్ని పరిశీలించి వీలైనంత త్వరగా యువతకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు ఈ ప్రచార కార్యక్రమంలో జెడ్ పి టి సి బడి గింజల రంగన్న మాజీ ఎంపీటీసీ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## దోచుకుంటున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు!







**పల్లెవెలుగు, ఆత్మకూరు:** లాక్‌డౌన్ తర్వాత పాఠశాలలు తెరుచుకున్న సంవత్సరం మొత్తం ఫీజు కట్టాలని విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ముక్కుపిండి ప్రైవేట్ స్కూలు యాజమాన్యాలు వసూలు చేస్తున్న స్థానిక విద్యాశాఖ అధికారి చోద్యం చూస్తున్నారు. స్వయంగా పిల్లల తల్లిదండ్రులు స్థానిక ఎం ఈ ఓ గారి దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదు అంటే వారికి కూడా ముడుపులు అందుతున్నట్లు ఉంది? అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆత్మకూరులోని డిపౌల్ స్కూల్లో బుక్స్, స్కూల్ బ్యాగ్స్, షూ, వంటివి స్కూలు లోనే అధిక ధరలకు అమ్ముతుంటే అటువైపు కన్నెత్తి చూడని అధికారులు. విద్యాశాఖ అధికారులనే శాసించే స్థాయిలో డిపౌల్ స్కూల్ యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరును చూసి విద్యార్థుల తల్లిదండ్రులు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాగా వారు అడిగిన కాడికి ఫీజులు కట్టి వస్తున్నారు.

## నాటి పాపాలే.. నేటి శాపాలు!

**పల్లెవెలుగు, తిరుపతి:** పంచాయతీ ఎన్నికల ఫలితాల తర్వాత టీడీపీలో అంతర్మథనం మొదలైంది. కుప్పంలో సైతం దారుణంగా ఓడిపోవడంపై నిరాశ వ్యక్తమవుతోంది. చంద్రబాబు నిర్వహించిన సమీక్షలో శ్రేణుల నుంచి తీవ్రమైన వ్యతిరేకత వచ్చినట్లు తెలుస్తోంది. సార్వత్రిక ఎన్నికల కంటే పార్టీ పరిస్థితి మరింత దిగజారిందని తెలియజేసినట్లు సమాచారం. 2019 ఎన్నికల్లో జిల్లావ్యాప్తంగా టీడీపీ ఒక్క స్థానానికే పరిమితమైంది. స్థానిక ఎన్నికల్లో అయినా పుంజుకుంటామనుకుంటే కుప్పంలోనే ఘోర పరాభవం ఎదురైంది.ఇన్నాళ్లు బలంగా ఉన్నామనుకున్న నియోజకవర్గంలోనే ఎదురుదెబ్బ తగలడంతో తమ్ముళ్లు దిగాలు చెందుతున్నారు. అధినేత చంద్రబాబు వాస్తవ పరిస్థితిని ఎంత వక్రీకరించినా పూర్వవైభవం వచ్చే అవకాశమే లేదని తేల్చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే తమ పుట్టి ముంచాయని వెల్లడిస్తున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజలను పట్టించుకోకుండా పార్టీని నాశనం చేశారని మండిపడుతున్నారు. నాటి మాటల పాలనకు.. నేటి చేతల పాలనకు ప్రజలు బేరీజు వేసుకునే ఓట్లేశారని తెలియజేస్తున్నారు.

**సంక్షేమమే సగం బలం!**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనే ఆ పార్టీ మద్దతుదారులకు సగం బలమని కుప్పం వాసులు అంటున్నారు. గతంలో ప్రభుత్వ పథకాలు దక్కాలంటే జన్మభూమి కమిటీల సిఫార్సులు తప్పనిసరని, ఇప్పుడు సచివాలయ వ్యవస్థ, వలంటీర్లతో నేరుగా ఇంటికే వస్తున్నాయని వివరిస్తున్నారు. ముఖ్యంగా కుప్పం నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా అర్హులందరికీ అందిన సంక్షేమ ఫలాలే ప్రస్తుత ఎన్నికల ఫలితాలకు కారణమని విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. 34,886 సామాజిక పింఛన్లు, 10,596 మందికి వైఎస్సార్ చేయూత, 10,418 మందికి ఇంటి పట్టాలు, 42,063 మందికి రైతుభరోసా, 26,903 మందికి అమ్మఒడి ద్వారా లబ్ధి చేకూరిందని వివరిస్తున్నారు. దీనికితోడు చంద్రబాబు ప్రజలకు అందుబాటులో ఉండకపోవడం కూడా టీడీపీకి నష్టం చేసిందని చెబుతున్నారు. పాలనను పీఏకి అప్పగించి ప్రజలను అష్టకష్టాలు పెట్టారని తెలియజేస్తున్నారు. అలాగే చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, వైఎస్సార్‌సీపీ నేత భరత్ అనుక్షణం ప్రజల్లోనే ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంతో మార్పుకు కారణమైందని విశ్లేషిస్తున్నారు. ఏదిఏమైనా చంద్రబాబు మోసపూరిత వైఖరి కారణంగానే పంచాయతీ ఎన్నికల్లో టీడీపీకి కనీసం ఏజెంట్లు కూడా లేని దుస్థితి దాపురించిందని వెల్లడిస్తున్నారు.

**చేసిందేమీ లేదు!** దశాబ్దాలుగా కుప్పం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నా చంద్రబాబు చేసిందేమీ లేదని స్థానికులు చెబుతున్నారు. వలసలను అరికట్టి బతుకుదెరువు చూపించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపిస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఇజ్రాయిల్ టెక్నాలజీ అంటూ మభ్యపెట్టడమే కానీ అభివృద్ధి చేయలేదని పెదవి విరుస్తున్నారు. తమది బీసీల పార్టీ అని చెప్పుకుంటూ లబ్ధి పొందారే తప్ప వెనుకబడిన వర్గాల సంక్షేమం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందుకే కుప్పంలో 78శాతం ఉన్న బీసీలు ఏకమై చంద్రబాబుకు గుణపాఠం చెప్పారని వెల్లడిస్తున్నారు.

# తుదిపోరుకు సర్వం సిద్ధం





➲ఉదయం 6.30 గంటల నుంచి మధ్యాహ్నం 3.30 వరకు పోలింగ్ ➲ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోండి ➲పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల ➲అథారిటీ జి.వీరపాండియన్, ఎస్పీ డా.కె.ఫక్కీరప్పలు

**పల్లెవెలుగు, కర్నూలు:** కర్నూలు జిల్లాలో తుది విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ఆదోని రెవెన్యూ డివిజన్ లోని 14 మండలాలలో 265 గ్రామ పంచాయతీలలో ఎన్నికలు ఈ నెల 21న సజావుగా నిర్వహించేందుకు పటిష్టమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఉదయం 6.30 గంటల నుండి మధ్యాహ్నం 3.30 వరకు పోలింగ్ జరుగుతుందని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలని పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అథారిటీ జి.వీరపాండియన్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో తుది విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ పకడ్బంది ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అథారిటీ జి.వీరపాండియన్, ఎస్పీ డా.కె.ఫక్కీరప్ప, జాయింట్ కలెక్టర్ (సంక్షేమం) సయ్యద్ ఖాజా మోహిద్దీన్, సమాచార శాఖ ఉపసంచాలకులు తిమ్మప్పలు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అథారిటీ జి.వీరపాండియన్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి, రెండవ, మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా జరిగాయని దీని కోసం కృషి చేసిన అధికారులు, ఓటర్లు, మీడియా మిత్రులకు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు. ఆదోని రెవెన్యూ డివిజన్ లోని 14 మండలాలలో 292 గ్రామ పంచాయతీలు, 3,064 వార్డులకు ఎన్నికలు జరగాల్సి ఉండగా, ఇప్పటికే 27 పంచాయతీ సర్పంచు, 869 వార్డు సభ్యుల స్థానాలు ఏకగ్రీవమయ్యాయి అన్నారు. 265 గ్రామ పంచాయతీలలో సర్పంచు, 2177 వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. ఎన్నికలు జరగనున్న 265 గ్రామ పంచాయతీలలో సర్పంచు స్థానాలకు 844 మంది, వార్డు స్థానాలకు 5,232 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఈ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. నాలుగవ విడత పంచాయతీ ఎన్నికలకు సంబంధించి పిఓ, ఓపిఓలను దాదాపు 8,752 మంది సిబ్బందిని కేటయించామన్నారు. 2,854 పోలింగ్ కేంద్రాలలో 6,09,347 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 376 పోలింగ్ కేంద్రాలను హైపర్ సెన్సిటివ్, 1078 పోలింగ్ కేంద్రాలను సెన్సిటివ్ గా గుర్తించామన్నారు. పోలింగ్ ముగిసిన అనంతరం సాయంత్రం 4 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. కౌంటింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించడంతోపాటు అందుకు తగ్గ ఏర్పాట్లు ముందస్తుగా చేసి ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొత్తాన్ని వీడియోగ్రఫీ చేస్తున్నామన్నారు. అదే రోజు ఉప సర్పంచు ఎన్నిక నిర్వహిస్తామన్నారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా, నిజాయితీగా పారదర్శకంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరిస్తూ ఎటువంటి తప్పిదాలకు తావులేకుండా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. హైపర్ సెన్సిటివ్, సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల్లో వీడియోగ్రఫీ తోపాటు అదనపు పోలీస్ ఫోర్స్ ఏర్పాటు చేశామన్నారు. రేపు కలెక్టరేట్ ఎన్నికల వార్ రూమ్/కంట్రోల్ రూమ్ నుంచి తుది విడత గ్రామ పంచాయతీ ఎన్నికలపై ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నామన్నారులి.

జిల్లా ఎస్పీ డా.కె.ఫక్కీరప్ప మాట్లాడుతూ కర్నూలు జిల్లాలోని ఆదోని రెవిన్యూ డివిజన్ 14 మండలాల్లో తుది విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు భద్రతా చర్యలను చేపట్టామని ప్రజలు స్వేచ్ఛాయుతంగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఫ్యాక్షన్ ప్రభావిత ప్రాంతాలపై విశేష నిఘా ఉంచమన్నారు. తుది విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 2 వేల 8 వందల మంది పోలీసులు విధులు నిర్వహిస్తున్నారు. 14 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సులు, 105 పోలీసు రూట్ మొబైల్స్ లతో పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతర నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల కోడ్ అమలులో వచ్చినప్పటి నుండి జిల్లా వ్యాప్తంగా రౌడీ షీటర్లు, గత ఎన్నికల్లో అల్లర్లకు పాల్పడిన వారిని, నేర చరిత్ర గల వారిపై మొత్తం 19,638 మందిని బైండోవర్ చేసి 2,051 కేసులు నమోదు చేశామన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన వారిపై 55 కేసులు నమోదు చేసి 109 మందిని అరెస్టు చేశామన్నారు. ఎన్నికల నేరాలకు పాల్పడిన వారిపై 16 కేసులు నమోదు చేసి 123 మందిని అరెస్టు చేశామన్నారు. నగదు 2 కోట్ల 19 లక్షల 35 వేల 007 రూపాయలు, నాటుసారా 1,415 లీటర్లు, 7,252 లీటర్లు మద్యం సీజ్ చేశామన్నారు. గత ఎన్నికలలో జరిగిన సంఘటనలు దృష్టిలో ఉంచుకొని ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఉంచామన్నారు.

## ఎన్నికలను ప్రశాంతంగానిర్వహించాలి



### పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన నంద్యాల సబ్ కలెక్టర్ కల్పనా కుమారి

**పల్లెవెలుగు ,గోనెగండ్ల:** మండలకేంద్ర మైన గోనెగండ్లలో పోలింగ్ కేంద్రాలను నంద్యాల సబ్ కలెక్టర్ కల్పనా కుమారి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల కమిషనర్ ఆదేశాలను మేరకు ఎమ్మిగ నూరు నియోజకవర్గం , ఆదోని నియోజ కవర్గం పోలింగ్ బూత్‌లను ప్రత్యేక అధి కారిగా నియమించి నందుకు శనివారం పోలింగ్ కేంద్రా లను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు పోలింగ్ కేంద్రంలో ఉన్న పరిస్థితులను అడిగి తెలుసుకుని వారికి తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆమె 50మంది ఉన్నతాధి కారులతో తహసీల్దార్లు,డిప్యూటీ తహ సీల్దార్, మండల డెవలప్మెంట్ ఆఫీసర్ లు పాల్గొని ప్రతి నియోజకవర్గానికి స్పెషల్ ఆఫీసర్‌గా నియమించి అక్కడ ఉన్న పరిస్థితులు పర్యవేక్షించేలా వారికి తగు సూచనలు తెలియ జేశారు.ఎన్నికల నిబంధనల ప్రకారం ఆర్ ఓ లు,పి ఓ లు,ఎ పి ఓ లు,ఓ పి ఓ లు భాధ్యతా యుతంగా విధులు నిర్వహించాలని అన్నారు. కొన్ని ప్రాంతాలలో అధిక ఓట్లు ఉన్న గ్రామాల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో గోనెగండ్ల తహసిల్దార్ వేణుగోపాల్ మండల డెవలప్మెంట్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ శరత్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తాగుబోతు భర్తకు ఝలక్ ఇచ్చిన భార్య,



**పల్లెవెలుగు, పుట్టపర్తి :** భార్య నుంచి విడాకుల నోటీసు రావడంతో మనస్థాపానికి గురైన ఓ వ్యక్తి విద్యుత్ టవర్ ఎక్కి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన పుట్టపర్తి మండలం మామిళ్లకుంట క్రాస్‌లో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. సుమారు రెండు గంటల పాటు అధికారులు నచ్చజెప్పడంతో ఎట్టకేలకు ఆ వ్యక్తి కిందకు రాగా అందరూ ఊపిరిపీల్చుకున్నారు. పుట్టపర్తి రూరల్ ఎస్ఐ బాబ్జాన్ తెలిపిన వివరాలివీ.. పుట్టపర్తి నగర పంచాయతీ బ్రాహ్మణపల్లికి చెందిన రవి ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఇతనికి అనంతపురానికి చెందిన లక్ష్మితో వివాహమైంది. వీరికి ఓ కుమార్తె ఉంది.తాగుడుకు బానిస కావడంతో లక్ష్మి పుట్టింట్లోనే ఉంటోంది. రోజులు గడుస్తున్నా అతనిలో మార్పు రాకపోవడంతో ఏకంగా విడాకుల నోటీసు పంపింది. దీంతో మనస్థాపానికి గురైన రవి శుక్రవారం సాయంత్రం మామిళ్లకుంట క్రాస్‌లో సమీపంలో మద్యం సేవించి 11కేవీ విద్యుత్ టవర్ ఎక్కాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక శాఖ సిబ్బంది, విద్యుత్ అధికారులు అక్కడికి చేరుకున్నారు. మెయిన్ లైను విద్యుత్ సరఫరా నిలిపివేయించి సిబ్బంది పైకి ఎక్కారు. నచ్చజెప్పేందుకు ప్రయత్నించగా.. మరింత పైకి వెళ్లాడు. తనకు విడాకులు వద్దని, భార్యే కావాలని భీష్మించాడు. సుమారు రెండు గంటల పాటు అధికారులు నచ్చజెప్పడంతో ఎట్టకేలకు కిందకు దిగాడు. అనంతరం అతడిని రూరల్ పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్లి విచారిస్తున్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేస్తాం

➲ నగర పాలక కమిషనర్ డి.కె.బాలాజీ అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్





**పల్లెవెలుగు, కర్నూలు :** కర్నూలు నగర పాలక ఎన్నికలకు సంబంధించి శనివారం కర్నూలు మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో నగరంలోని మూడు పోలింగ్ కేంద్రాల మార్పునకు సంబంధించి గౌరవ నగర పాలక కమిషనర్ డి.కె.బాలాజీ , అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, సంబంధిత ఎన్నికల ఆర్వో, ఏఆర్వోలతో కలిసి అన్ని రాజకీయ పక్షాల ప్రతినిధులతో సమావేశమై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కర్నూలు నగర పాలక సంస్థ ఎన్నికల నిర్వహణకు సంబంధించి మార్చి 10వ తేదీన నగరంలోని 380 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఇప్పటికే పోలింగ్ కేంద్రాల్లో అవసరమైయే మౌలిక సదుపాయాల కల్పనకు చురుగ్గా పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో కర్నూలు నగరంలో 15వ వార్డు పరిధిలోని 15/1, 15/2 అనే పోలింగ్ కేంద్రాలు ఓ మతానికి సంబంధించిన ప్రార్ధన మందిరం పరిసరాల్లో ఉండడం వల్ల, అలాగే 43/1 అనే నంబర్ గల పోలింగ్ కేంద్రం కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని ఓ ప్రైవేట్ వ్యక్తులకు సంబంధించిన గోడౌన్ లో ఉండడం వల్ల మార్పు చేయాల్సిన అవసరం ఉందని, ఈ మూడు పోలింగ్ కేంద్రాలను ఇప్పుడున్న ప్రాంతం నుంచి ఆ వార్డు పరిధిలోనే మరో చోటుకు మార్చడానికి అనుమతినివ్వాలని ఇప్పటికే రాష్ట్ర మునిసిపల్ శాఖ వారిని కోరామని చెప్పారు. అలాగే ఈ కేంద్రాలను మరో చోటునకు మార్చడానికి ప్రతి రాజకీయ పక్షాల వారు తమ సూచనలు, సలహాలను తెలపాలని కమిషనర్ కోరారు. ఇప్పటికే ఈ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ఆయా వార్డుల పరిధిలోనే అనువైన స్థానాలను పరిశీలించామని, ఈ విషయంపై ప్రతి రాజకీయ పార్టీ ప్రతినిధులు ఒక ఏకాభిప్రాయానికి వస్తే అందుకనుగుణంగా ఏర్పాట్లు చేస్తామని వివరించారు. నగరంలో ప్రస్తుతం మోడల్ కోడ్ ఆఫ్ కాండక్టు అమలులో ఉన్నందున అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నగర పాలక ఎన్నికలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే 24 గంటలు మునిసిపల్ కార్యాలయంలోనే ఎన్నికల సందేహాల నివృత్తి హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. 7422992299 అనే నంబర్ చేసి ఎన్నికల సమస్యలు తెలుపవచ్చని చెప్పారు. ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడానికి అందరూ సహకరించాలని ఆయన కోరారు. అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ తమకు వార్డుల మధ్య సరిహద్దులు తెలియక సతమతమవుతున్నామని ఇందుకు మొత్తం 52 వార్డులకు సంబంధించిన ఒక్కొక్క వార్డు సరిహద్దులు సూచికలు తెలిపే ఒక రికార్డ్ ను ప్రతి రాజకీయ పార్టీల వారికి అందజేయాలని, అలాగే పోలింగ్ కేంద్రాల వారీగా ఓటరు జాబితాను అందించాలని కమిషనర్ బాలాజీ దృష్టికి తీసుకొచ్చారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించి సరేనన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి నగర పాలక అధికారులకు తాము పూర్తిగా సహకరిస్తామని చెప్పారు. అనంతరం అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, పట్టణ ప్రణాళిక డీసీపీ కోటయ్య, సంబంధిత ఎన్నికల ఆర్వోలు చేనేత మరియు టెక్స్ టైల్స్ పరిశ్రమల శాఖ ఏడీ జి.వెంకటేశ్వర్లు, మైనర్ ఇరిగేషన్ ఈఈ ఆర్.చంద్రశేఖర్, మునిసిపల్ అధికారులు గుర్తించిన ఆ మూడు స్థలాలను అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులంతా కలిసి పరిశీలించడం జరిగింది. నగర పాలక పిఆర్వో ఏ.వి.రమేష్ బాబు పాల్గొన్నారు.

## కార్పోరేషన్ ఎన్నికల్లో టిడిపి గెలిస్తేనే కర్నూలు అభివృద్ధి చెందుతుంది : టి.జి భరత్



**పల్లెవెలుగు, కర్నూలు:** కర్నూలు నగరపాలక సంస్థ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిస్తేనే కర్నూలు నియోజకవర్గంలో అభివృద్ధి జరుగుతుందని కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. శనివారం మౌర్య ఇన్‌లో 18, 22, 23, 24, 25 వార్డులకు సంబంధించిన కార్పోరేటర్‌గా పోటీ చేస్తున్న అభ్యర్థులు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. కార్పోరేషన్ ఎన్నికల్లో ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై చర్చించారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ అధికార పార్టీకి ఓటు వేస్తే ప్రశ్నించే వారు లేరన్న ధీమాతో అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. అందుకే కార్పోరేషన్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి చెందిన అభ్యర్థులు కచ్చితంగా విజయం సాధించాలన్నారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ రెండు సంవత్సరాల్లో కర్నూల్లో అభివృద్ధి ఎలా ఉందో అందరికీ తెలుసన్నారు. వార్డుల్లో బాగా కష్టపడి పనిచేసే వారినే అభ్యర్థులుగా ఎంపిక చేశామని.. వారి గెలుపుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని చెప్పారు. ఇక టీడీపీ ఎలా పుంజుకుందో పంచాయతీ ఎన్నికల్లో విజయాలే నిదర్శనమన్నారు. ఇదే జోరును కొనసాగించాలన్నారు. ప్రజలు స్వచ్ఛందంగ టిడిపికి ఓటు వేస్తున్నారన్నారు.

Editor , Publisher, Printer & Owner : **M. KRUPAVARAM,** Door NO. 46/788A, 1st Floor, Opp III Town Police Station, Budhawar Peta, Kurnool 518002, A.P.
Printed at : Narendra Printers, 64/156, Near Municipal Open Air Theatre, S.Nagappa Street, Kurnool - 518 001, *pallevelugu999@gmail.com*, Phone No: 08518 - 279555. Regd : RNI No. APTEL/2013/48484